some other direction but that lacuna must not be very hopeful. To me it appears that we have neglected a most in certain spheres. If we just apply our standard to find out what is the progress be have achieved we find that absolutely nothing has been achieved. For example one general question which is generally put is this: How is the youth of the State spending their time? How are our youth in the villages spending their leisure time? Their life has been dull, monotonous and humdrum. Is there anything which we have done during the last 17 years to enliven their lives? Practically we find nothing. There were certain avenues of recreation which were open to them according to their previous system of life. They are no longer there. We have not replaced them by new methods of recreation. The only recreation open to them is the Cinema to which he can go to a near by town to a touring talkies. Otherwise there is nothing to enliven his life. Even the students in High Schools, what percentage are found on the playground in the evenings? During the last 17 years there has been a great increase in our population and in our youth. Number of educational institutions have been opened. Number of High Schools have been opened. A record number of High Schools have been opened in some districts. But is there any person who knows as to the number of playgrounds which came into existence during all these 17 years. In some districts playgrounds which were in use have come into disuse. If we take the statistics of the number of youths who are found on the playgrounds in the evenings, we find it is an absolutely disproportionate number. Sports has become the luxury. An ordinary middle class man cannot afford to send his son or daughter to the playground in the evening. If we judge the progress of our State by the standard of games or by the opportunities which are open to a youth to spend in the evening, practically we find we have not made any progress. On the other hand, we have retarded. The Education Demand has got the greatest percentage in the budget. Should we

not make that at least 1/30th of this amount allotted to the budget should be compulsorily spend on playgrounds and sports. I learn that about 45 lakhs has been spent for the construction of a Stadium in Hyderabad. That is not enough. Construction of one stadium in the city is not going to achieve any purpose. Of course, it is certainly a progressive measure. I do not know how far that stadium is catering to the needs of various types of sportsmen But it is necessary that at least in firka headquarters we should develop good playgrounds. The Samithis are entrusted with this programme of looking to recreation of the villages. But their financial condition is such that they can hardly think of getting or acquiring a playground. Something must be done to enliven the rural areas and to make the young men in the rural areas devote at least half an hour or one hour in the evenings for his recreation and games. There are many things which require plugging. Every year we are getting the reports of the Public Accounts Committee and Estimates Committee but we rarely hear as to what action the Government is taking on the reports. A mere glance of the second report of the Public Accounts Committee will show very serious lacuna in the working of the various departments. Some of the remarks are very stringent. It is better we set up a tradition of the Finance Minister or the concerned Minister coming forward with his reply or answer immediately after the reports are published or at least at the next sitting so that we can understand what exactly is done by the Committees. Else it is of no use except as academic discussion or reference by some hon. Members. Some of the points mentioned by some of the hon Members do require consideration. For example Mr. Das has pointed out the number of village officers kept under suspension. This is due to the fact that there is a lacuna

in the present enactment. After the Village Officer's Act has been struck off by the Supreme Court, the Act has not been consolidated and brought up to date. Many a time temporary appointments are made. But the anomalous position is that when these temporary candidates are involved in small offences like temporary misappropriation or embezzlement, charges are framed and they are kept under suspension. Others are appointed in their places. We do not come across this position of a temporary candidate being kept under suspension and charges being given and enquiries being conducted against him. Naturally after he is cleared, the candidate who has been appointed in his place is again replaced with the net result that we find two persons contending for a temporary post. The law on the point is not quite clear and the Board Standing Orders are not quite clear and the Hereditary Village Officer's Act does not apply to the case of a temporary candidate. It is therefore necessary to bring the law up to date, with regard to the village officers. And with regard to one of the references made by the leader of the opposition who opened the debate with regard to Neera Societies. I have got one suggestion to make. The Government is thinking of auctioning the Neera Societies. The Madras Prohibition Act which was passed in 1937 did not contemplate such a situation whether Neera Societies could be brought to auction. There is no provision in the enactment to bring the Neera Societies to auction. That was pointed out while examining the rules under the Subordinate Legislation committee. The Act has to be brought up to date so that it can cover the cases or it can give authority to the Government to bring all the Neera Societies to public auction. With regard to the enactments regarding land legislation, it has been a very painful thing

for us that an enactment is brought and hardly before the ink dries up, we are coming forward with an amendment of the Act. The law with regard to land tenures has been in a confused state on account of historical developments and various regional factors and we have come to a stage where we can consolidate it We know that we passed a Land Ceilings Act. In practice, it has not achieved any purpose. It has been of no utility. We find that it has been a futile enactment. Is it not necessary that we should withdraw that enactment? It is not necessary that we should contend ourselve by bringing an enactment which governs the relationship between the landlord and the tenant. That will be more than enough and if that enactment is brought up to date after taking into consideration the present position, we can repeal some of those obsolete, useless and purposeless enactments. Before I close I must say a word. Our Finance Minister is known for his dynamism and original outlook. I hope the next financial year will be devoted to a peaceful and purposeful action for progress.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):—అధ్యక్షా, ఈ బడ్జెటు చర్చలలో ముఖ్య మంత్రిగారయితేనేమి, ఆర్థిక మంత్రిగారయితేనేమి, కేంద్రప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వం పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నదని తప్పనిసరిగా ప్రకటించినందుకు అభినందిస్తున్నాను. కాని యీ విషయమై స్పష్టముగా ఒక తీర్మానం శాసన సభలో చేసి, ఏ ఏ సమస్యలలో కేంద్రప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు న్యాయంగా యివ్వవలసిన ఆర్థిక సహాయంగాని, శాంక్షన్ చేయవలసిన ప్రాజెక్టు గురించిగాని ఉపేక్ష చేసినారో, ఎక్కడ అన్యాయం జరిగినదో, అది స్పష్టంగా తెలియజేస్తూ తీర్మానం పెట్టియున్నట్లయితే, వారు చేసిన ఉపన్యాసానికి, ఎంతో దోహదకారిగా సహాయకారిగా ఉండి భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ యొక్క అభివృద్ధికి సహాయకారిగా ఉండగలదని మనవి చేస్తున్నాను.

ఇప్పుడు రోజురోజుకు విపరీతంగా పెరుగుచున్న ధరల [illegible] ప్రజలలో ప్రభుత్వ ఉద్యోగులలో, యావత్ సమాజంలో ఒక తీవ్రమైన ఆందోళన, అలజడి ఉన్నది. ధరల పెరుగుదలకు కారణం బ్లాక్ మార్కెట్, [illegible] అని ప్రచారం జరుగుతోంది. అసలు బ్లాక్ మార్కెటింగ్, హోర్డింగ్ వల్ల ధరలు పెరుగుతున్నాయా, లేక గవర్నమెంటు కంట్రోలు విధానాలవల్ల బ్లాక్ మార్కెటింగ్, హోర్డింగ్ వచ్చి విపరీతంగా ధరలు పెరుగుతున్నవా [illegible] అవసరం. ఇది కంట్రోల్సువల్ల జరుగుతోంది. [illegible] కంట్రోలు లేనప్పుడు విచ్చలవిడిగా ఎంత కావాలంటే అంత మార్కెటు రేటు [illegible] ఒక్క కె. జి యివ్వమంటే రెండు కె. జి లు పట్టుకువెళ్ళమని అమ్మే పరిస్థితి [illegible]నే వారిని ప్రోత్సహించే పరిస్థితులు ప్రత్యక్షంగా ఎరుగుదుము కాని కంట్రోలు వచ్చేటప్పటికి ఆ వస్తువే కనబడకుండ పోయింది. కంట్రోల్సు వచ్చేటప్పటికి కొరత అని చెప్పబడుతోంది—కృత్రిమ లెక్కలద్వారా డబ్బు మదించి పెట్టగలిగేవారికి ఎంత డబ్బు అయినా పెట్టి ఎన్ని వస్తువులయినా తెచ్చుకునే అవకాశం ఉన్నది కనుక ఈ నాడు అవలంబిస్తున్న కంట్రోల్సు విధానం సవరించందే ధరలు ఒక అదుపు స్థాయికి రావు అంతేకాదు, ప్రభుత్వం టాక్సేషన్ విధానంకూడ పునరాలోచించవాలి. ఇప్పుడు మళ్ళీ సేల్సు టాక్సు రివైజ్ చేయబోతున్నామని, షుగర్ కేన్ మీద యింకా వేయబోతున్నామని చెబుతూ మరొక ప్రక్క ధరల పెరుగుదల అరికట్టుటకు బందోబస్తు చేస్తున్నామని సిబ్బందిని పెట్టడం, దానివల్ల సరుకే కనబడకుండా పోవడం యీవిధంగా అనర్థాలకు అరాచకాలకు దారి తీసే విధానం సవరించి టాక్సేషన్‌కు ఒక స్థిరత్వానికి తీసుకురానిదే ధరలుకూడ స్థిరత్వానికి వచ్చే ఆస్కారం ఉండదు. పన్నులు పెంచుతుంటే ధరలు పెరుగుతుంటాయి. అందువల్ల పన్నుల హెచ్చింపు ఆపుచేయడమేగాక అధిక పన్నులను తగ్గించనిదే ధరలు ఒక స్థిరస్థాయికి రావు.

ఇటీవల నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు 27వ తేదీన Call attention day' జరిపారు. ఇక్కడ ఒక విషయాన్ని మంత్రుల దృష్టికి తెచ్చుటకు 'Call attention notice' యిచ్చునట్లు. వారుకూడ—నాన్ గజెటెడ్ ఉద్యోగులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, క్లాసు 4—సర్వెంట్సు సమిష్టిగా కాల్ అటెన్షన్ డే అని సెలెబ్రేట్ చేశారు నేను కాకతాళీయంగా ఆరోజున రేపల్లెలో ఉండటం

...లా నన్ను రమ్మన కోరిన మన సేనుబాడ వాళ్లొనడం జరిగింది వారు చెప్పారు ఆవే కమిషన్‌లో మా కష్ట సుఖాలను విచారించుటకు మా ప్రతినిధులుకూడ ఉండాలి లేకపోతే అది వన్‌సైడెడ్ రిపోర్టుగా ఉంటుంది, అట్లా కాకుండ. మాకు కూడ ప్రాతినిధ్యం ఉండాలని అన్నారు అయినా ఇప్పుడు మరో One man Commission ఒక హైకోర్టు జడ్జిని వేద్దామని కల్పం చేయవలసిన అవసరం ఏమి ఉన్నది? ధరలు పెరిగినవి, జీవనం దుర్భరం అయిందని ఒక ప్రక్క గవర్న మెంటు ఒప్పుకుంటోంది. ఎంతవరకు పెరిగినది వారివద్ద లెక్కలు ఉన్నవి అటు వంటప్పుడు వెంటనే యీ సమస్యను పరిష్కారం చెద్దామనే ఉద్దేశం, సదభి ప్రాయం ఉంటే, ముఖ్యమంత్రిగారు ఆర్థికమంత్రిగారు, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, టీచర్సు ప్రతినిధులు, నలుగురయిదుగురు కూర్చొని వారి కష్టసుఖాలు తెలుసుకొని, ప్రభుత్వ ఆర్థిక స్తోమత వారికి తెలియజేయు చున్నను వారి యొక్క కష్టసుఖాలు ప్రభుత్వం విచారించి వెంటనే వారం రోజుల్లో పరిష్కారం చేయవలసిన సమస్యకు సంబంధించి one man commission వేస్తాను, అంతవరకు ఆగండి, ఎండ అయితే చల్లని నీరు త్రాగండి, అని చెప్పడం ఎంతవరకు సమంజసం. ...చేయుగలిగిన సహాయం సకాలంలో సక్రమంగా చేస్తే వారు ... పొందగలరు ... నాగా లాండ్ నుంచి నండియా ప్రభుత్వ పాలసీ ప్రకారం చేస్తే ... నాగాలేండ్ వారు ... రాష్ట్రం కావాలంటే, పనికిరాదని, రక్తపాతం సాగిన తరువాత ఇప్పుడు ప్రత్యేక రాష్ట్రం యిస్తామంటే పనికిరాదు నాకు ఇండిపెం డెన్సు కావాలని డిమాండు చేస్తున్నట్లుగా మన ప్రభుత్వం నాన్‌గెజిటెడ్ ఆఫీసర్సు తో వ్యవహరించకుండ సరాసరి వ్యవహారాలు చేయండని చెబుతున్నాను. ఇప్పుడు కమిషన్ వేసి కాలాతీతం చేయడం అనవసరం కనుక దీనికి తొందరగా తగు నిర్ణయం తీసుకొనుట మంచిది

ఇటీవల పత్రికలలో చూచాము—ఫుడ్ గ్రెయిన్స్ కార్పొరేషన్ వారు ఆంధ్రలో సరాసరి ఏప్రిల్ 1వ తేదినుంచి ప్రొక్యూర్ మెంట్ ప్రారంభిస్తారని వార్త వచ్చింది. కాని ఈ శాసనసభలో ప్రప్రథమంగా ప్రొక్యూర్ మెంటు ఆంధ్ర రాష్ట్రంలో జరప డానికి వీలులేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాదించి, ఎదిరించి ప్రొక్యూర్ మెంటు

లేకుండ చేసిందని ప్రకటన ముఖ్యమంత్రిగారు చేశారు. దానికి సభ్యులందరు శ్లాఘిస్తూ మాట్లాడారు. అటువంటప్పుడు యీ శ్రీ ... వార్త ... విజం అనేది చెప్పడానికి ఆస్కారం లేదు ... పత్రికలలో వచ్చినది ఖండించ లేదు.

అది నిజమే అయితే మొన్న మొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రచారం గాని ప్రచురణగాని గాలికి ఎగిరిపోయిందా, లేక యీనాడు జబర్దస్తీగా కేంద్ర ప్రభుత్వం Food Grains Corporation తమ నిర్ణయాలు తమ ఇష్టానుసారం అమలు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి సలపన్గనున్నట్లా అనే విషయం నాకు దురూహ్యంగా ఉన్నది. ఇది జరిగితే మరింత తీవ్రపరిణామాలు ఆహార సమస్య విషయంలో ఏర్పడక తప్పదు. అత్యంగాగానుగాను వర్తకులు చేస్తున్న బ్లాక్ మార్కెటింగ్ గురించి తీవ్రంగా విమర్శించారు. బ్లాక్ మార్కెటు చేస్తున్న వారు ఎవరైనా సరే-అటువంటివారు వర్తకులేకాదు, మధ్యవర్తులే కాదు, బ్రోకర్సేకాదు, అటువంటివారు పట్టుబడితే వారిని తప్పించడానికి తిరుగుతున్న మధ్య దళారులేకాదు, వారికి కఠినంగా శిక్షించాలి, ఖండించాలి, సమాజం, వారిని క్షమించడానికి వీలులేదని మనవి చేస్తున్నాను-ఇటీవల జిల్లాలలో సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటువారు వచ్చి కొన్ని మిల్లులలో స్టాకు అంతా తీసుకొంటున్నారు, మరికొన్ని మిల్లుల జోలికి అసలే పోవడంలేదు, ఇది ఒక పద్ధతి ప్రకారం వ్యవహారం జరగడం లేదని సర్వత్రా ఆందోళన వస్తోంది. గవర్నమెంటు డిపార్టుమెంటుకు ఈ విధమైన పక్షపాత వైఖరి ఎందుకు ఏర్పడింది? కొంతమంది మిల్లర్సువద్ద నూటికి నూరుపాళ్ళ స్టాకు తీసుకొనడం, కొంతమంది వద్ద 50% తీసుకొనడం, కొంతమంది వద్ద అసలు వారి జోలికే పోకుండ ఉండటం ఎందుకు జరుగుతోంది. బ్లాక్ మార్కెట్ అనేది administrationలోనే ఉన్నదా? లేక మంత్రుల సలహాలలో ఉన్నదా? అనేది తెలుసుకోవాలి. మీరు చెప్పండి మేము విచారణచేస్తాం-అంటారు. మేము చెబితే విచారణ జరుగుతోందోలేదో తెలియదు. ఉద్యోగస్థుల అక్రమాల గురించి, అరాచకాల గురించి తెలియజేస్తే, తెలియజేసినవారికి ఆ విచారణ గురించి నోటీసు ఇవ్వడం యీ ప్రభుత్వంలో ఆచారం లేదు. Ex-parte విచారణ చేసి baseless అంటున్నారు. ఎవరి మీద నేరారోపణ చేస్తారో వారే విచారణ చేస్తారు, వారే రిపోర్టు పంపిస్తారు, ఆ allegations అన్నీ bascless అంటారు. Allegations చేసిన వారికి అవకాశం ఇచ్చి వారు చెప్పినది విని, అవి వారు ఋజువు చేయలేకపోతే గవర్నమెంటు కొట్టిపారేసి వారి మీద ప్రాసిక్యూషన్ చేసినాసరే సంతోషమే. కాని ఫిర్యాదు చేసినవారికి నోటీసు

ఉండదు. అది ఏ undergroundలో విచారణ జరుగుతుందో అర్థంకాదు. నేను మనవి చేసేది ఈ ప్రొక్యూరుమెంటు విధానం తెచ్చిపెట్టితే మరింత అరాచకం వస్తోంది. స్వేచ్ఛా వ్యాపారం జరుగుతున్నప్పుడు లేనిఇబ్బందులు, ఇప్పుడు Our గవర్నమెంటు కంట్రోల్సు పద్ధతివల్ల తెచ్చి పెట్టుతున్నారు. కంట్రోల్సు లేకుండ స్వేచ్ఛగా వ్యాపారం సాగించుకో నివ్వండని స్వతంత్రపార్టీ చెబుతున్నదానికి, డబ్బు ఉన్నవారు లేనివారిని దోచుకు తినండని చెబుతున్నారనే విధంగా కృత్రిమ వ్యాఖ్యానం చేసి ప్రచారం చేస్తున్నారు. మీరే ఆలోచించండి ఈ నాడు స్వేచ్ఛగా వ్యాపారం జరిగితే ఏ బాధలో పడి వ్యాపారస్థులు ఏ పదివేలో లక్షో పెట్టుబడి పెట్టి బజారులోకి వచ్చి తమ వస్తువులు ఎంత త్వరగా విడుదలచేస్తే తమకు అంత స్వల్పంగా interest పడుతుందని, త్వరగా లాభాలు సంపాదించుకోవచ్చునని, ఆ విధంగా turn over ఎక్కువ చేయడానికి స్వేచ్ఛా వ్యాపారంలో ప్రతి వర్తకుడు పూనుకుంటాడు. కంట్రోలు వ్యాపారంలో ప్రభుత్వం వందమంది నోరుకొట్టి ఏ ఒకరికో లైసెన్సు ఇచ్చినందువల్ల ఆ ఒక్కరికి ఆ వ్యాపారంమీద గుత్త అధికారం సంక్రమించటం, అయన తెచ్చుకొన్న వస్తువులు దాచిపెట్టి, సరుకులేదని హోర్డ్ చేసి ఎక్కువరోజులు నిలువ ఉంచి, తర్వాత ఎక్కువ ధరకు అమ్ముకొనే పరిస్థితి ఈ కంట్రోలు విధానంవల్ల వస్తుంది కాని స్వేచ్ఛావ్యాపారంవల్ల కాదని నేను వేరే మనవి చేయవలసిన పనిలేదు. ఈ విషయాలన్నీ మీరు గమనించే, కంట్రోలు పెట్టి, వందమంది చేసే వ్యాపారం, తొంభై తొమ్మిదిమంది నోరుకొట్టి ఒకరిచేతిలో పెడుతున్నారు. మొనాపలీ క్రియేట్ చేస్తున్నారు ఈనాడు షుగర్ పర్మిట్స్ ఉన్నవారు కూడ షుగర్ డీలర్స్ దగ్గరకు వెడితే, పర్మిట్స్ చూపించినా స్టాక్ లేదని షుగర్ డీలర్స్ చెబుతున్నారు. కారణం ఏమిటి ? షుగర్ డీలర్స్ షుగర్ కంట్రోలు ధరకు అమ్మితే తమకు నష్టం వస్తుందని అంటున్నారు. షుగర్ డీలర్స్ కంట్రోలుధరకు అమ్మితే ఎందుకు నష్టంవస్తుంది ? దానికి కారణం — షుగర్ డీలర్స్ లైసెన్సులు తెచ్చుకోటానికి మూడు నాలుగువందల రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తున్నది. ఖర్చులేకుండా లైసెన్సు రాదు అనే సంగతి అందరికి తెలిసిన సత్యం. ఎవరైనా లైసెన్సుగురించి దరఖాస్తు పెట్టుకొంటే, గవర్నమెంటుయొక్క పబ్లికులంచం ఉంది. అది స్మాల్ సేవింగ్స్ సర్టిఫికెట్సు. స్మాల్ సేవింగ్సు సర్టిఫికేటు రు. 100 లతో కొని దరఖాస్తుతో దాఖలుచేయాలి అది పబ్లికు లంచం ఇదిగాక, ఉద్యోగులలో ఎడ్మినిస్ట్రేషన్ లో ఎన్నో లంచాలుఉన్నవి. ఈ విధానం మారి వర్తకులను కంట్రోలు చేయాలంటే, మీరు వారిని స్వేచ్ఛగా వ్యాపారం

చేసుకోటానికి అవకాశం ఇచ్చి దొంగతనం చేసినవారిని తీవ్రంగా దండించి, న్యాయ విచారం చేయాలి. గవర్నమెంటు అత్తగారు పెత్తనంలాగా, అందులో చేయిపెట్టటం, తనకు ఇష్టమైనవారికి లైసెన్సులు ఇవ్వటం ఇష్టం లేనివారికి లేదని చెప్పటం, లైసెన్సులు వున్నవారు సరకు హోర్డు చేసుకోవటం, హోర్డు చేసుకొన్న వారిని కప్పిపెట్టి, ఉపన్యాసాలు మాత్రం శాసనసభలో దండిగా, పెద్దగా, గొప్పగా చేయటం — ఇది సరైన పద్ధతికాదని మనవిచేస్తున్నాను.

పంచాయితీ సమితులలో వున్న ప్రాథమిక ఉపాధ్యాయులను గురించి ఒక విషయం దృష్టికి తీసుకురావాలి. ట్రయినింగ్ అయిన టీచర్సు లేరని, ఎన్నో మందిని అన్‌క్వాలిఫైడ్ వారిని టెంపరరీగా వేయటం, వారికి ఎక్కడైనా కన్‌ఫర్మేషన్ క్లెయిమ్ వస్తుందేమోనని సంవత్సరానికి ఒకసారి వారిని సస్పెండ్ చేయటం. తిరిగి మళ్ళీ స్కూల్సు తెరచిన వెంటనే వారిని ఉద్యోగాలలో వేయటం ఆచారం ఉండేది. ఇప్పుడు అది ఎందుకోగాని — సంవత్సరానికి ఒకసారి సస్పెండ్ చేసే పద్ధతి తీసివేసి, గవర్నమెంటు, ఆరు నెలలకు ఒకసారి సస్పెండు చేయమన్నారు. ఆరు నెలలకు ఒకసారి సస్పెండు చేసినందువల్ల, ప్రాథమిక విద్యావిధానం గ్రామాలలో చాలా తీవ్రంగా దెబ్బ తింటున్నది. ఆరునెలలు అయిపోగానే ప్రాథమిక ఉపాధ్యాయులను సస్పెండు చేస్తున్నారు. తిరిగి సమితివారు వారిని ఉద్యోగాల్లో వేయాలంటే, ఎంప్లాయిమెంటు ఆఫీసుద్వారా వారికి జాబితా రావాలి. ప్రపోజల్సు రావాలి. తిరిగి వారిని ఉద్యోగాలలో వేసేసరికి కనీసం రెండు మాసాలు పడుతున్నది. ఈ రెండు మాసాల మధ్యకాలంలో పిల్లలకు చదువులేదు. అందువల్ల చదువు దెబ్బతింటున్నది. ఉపాధ్యాయులుకూడ తమ వృత్తియెడల విశ్వాసం, నమ్మకంలేక, చాలా అరాచక పరిస్థితులు ఏర్పడుతున్నవి. టెంపరరీ ఉపాధ్యాయులను ఆరు మాసాలకు ఒకసారి, సస్పెండ్ చేసే ప్రస్తుత పద్ధతిని తీసివేసి, తిరిగి పూర్వంమాదిరిగా సంవత్సరానికి ఒకసారి సస్పెండుచేసే పద్ధతి పునరుద్ధరించటం చాలా త్వరగా జరగవలసిన అవసరం ఉంది. లేకపోతే గ్రామాలలోని పంచాయితీ సమితి పాఠశాలలకు తీవ్రమైన అభివృద్ధి నిరోధకము ఏర్పడుతుందని నేను మనవిచేస్తున్నాను. బాక్‌వర్డ్ క్లాసెస్ గురించి కేబినెట్ సబ్‌కమిటీ ఏమిచేస్తున్నదని అడిగితే ఇంతవరకు సరైన సమాధానం రాలేదు. ఈ కేబినెట్ సబ్‌కమిటీ క్రయిటీరియా గురించి పరిశీలించటానికి వేశారని పత్రికలలో వార్త వచ్చింది. ఇది ఎప్పుడు పరిశీలిస్తారు? ఉన్న క్రయిటీరియాను రద్దుచేసి, అంతా సర్వదుంబాలా ఇనాములుగా చేసి, — గ్రాంటుపేరు బాక్‌వర్డుక్లాస్ — ఎకనమిక్ బాక్‌వర్డునెస్

క్రయిటీరియా, అందరికీ పంచటం—పి. క్రిస్ట్రా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్‌లో 40 లక్షల రుపాయల వరకు స్కాలర్‌షిప్స్ పంపకం జరుగుతున్నది.

అది అగ్రజాతి వర్ణస్థులలోని పేదవారిని గురించి ఉన్నది కావి ఎవరికి ఇక్కడ తరం లేదు. అవి 80 లక్షలు చేసినా నాకు అభ్యంతరం లేదు. కావి, బాక్‌వర్డ్ క్లాసెస్‌గురించి అని ప్రత్యేకంగా సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఒక గ్రాంటు ఉంటే, అది ఎకనమిక్ బాక్‌వర్డ్‌నెస్ అని కొత్త రకమైన కొలతబద్ద పెట్టినందువల్ల మళ్ళీ అందరూ పంచుకొని తినటం జరుగుతున్నది ఎకనమిక్ బాక్‌వర్డ్‌నెస్ యే గవర్నమెంట్ నిజంగా, సీరియస్‌గా, సిన్సియర్‌గా ఫీల్ అయితే—ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లోనే మెరిట్ స్కాలర్‌షిప్స్ పెట్టాలి, అక్కడ ప్రొవిజన్ యే లేదు, 10 లక్షలు గత సంవత్సరం ఇచ్చారు. ఇప్పుడు మళ్ళీ 10 లక్షలు ఇస్తున్నారు అధికారంలో ఉన్నవారికి ఎవరు మెరిట్‌గా ఉన్నట్లు కనబడితే, వారికి మెరిట్ స్కాలర్‌షిప్ వస్తుంది మెరిట్ ప్రకారంగా వారు పంచుకొంటున్నారు అది ఒక పద్ధతి జరుగుతున్నది బాక్‌వర్డ్ క్లాసెస్ పేరుతో వచ్చినదానికి కూడ యీ పద్ధతం పెట్టి, దానిని ఎందుకు సర్వనాశనం చేస్తున్నారో నాకు అర్థం కావటంలేదు అందువల్ల కేబినెట్ సబ్ కమిటీ అనేది ఏమి చేయదలచుకొన్నది, ఎప్పుడు నిర్ణయం చేస్తారు, దాని సందర్భం స్పష్టమైన ప్రకటన కనీసం యీ ఎప్రో ప్రియేషన్ బిల్లు సందర్భంలో అయినా మంత్రిగారు శాసనసభలో చేయాలని ప్రార్థిస్తున్నాను మన లక్ష్మణదాసుగారు శిస్తుల నిర్బంధం గురించి, అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్న బాధలు గురించి ఎంతో ఆవేదనతో మాట్లాడారు. విలేజిఅధికారులను సస్పెండ్ చేయటం గురించి మాట్లాడారు విలేజ్ అధికారులను సస్పెండ్ చేయటం బాగా లేదని అన్నారు, విలేజ్ ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేసే విధానం ప్రభుత్వంలో ఎందుకు వచ్చిందన్న విషయం వారికి తెలిసినా, స్పష్టంగా చెప్పలేకపోయారని అనుకొంటున్నాను ఈ నాడు అధికారులు ఎన్ని గ్రామాలలో నిర్బంధంగా శిస్తులు, దస్తుల వసూలు చేయలేరని, అందువల్ల ఉద్యోగస్థులను బెదరగొట్టి, అదరగొట్టి సస్పెండ్ చేస్తే, వారు ఇళ్ళలో చొరబడి, ఇష్టం వచ్చినట్లుగా వసూలుచేసి ఇస్తారని మనకు డబ్బు రావటం ప్రధానమని, ఆ దృష్టితో గ్రామ ఉద్యోగులను అదరగొట్టి బెదరగొట్టి, రైతుల వగ్గరనుండి శిస్తులు, దస్తులు, డిమాండ్ నోటీసులు లేకుండా, ఒక పద్ధతి లేకుండా నిర్బంధంగా వసూలు చేయిస్తున్నారు రంగాపురం గ్రామానికి 4 వేల రు బకాయి ఉంటె, రంగాపురంనుండి రావలసిన మొత్తం 4 వేల బకాయి మాత్రమే గవర్నమెంట్, తహశీల్‌దార్ దృష్టిలో ఉంటుందిగాని, ఎవరెవరిదగ్గర

ఎంత వసూలు చేస్తున్నారు అన్నది గవర్నమెంటుకు [illegible] కలెక్టర్ మ
గవర్నమెంట్ తిసుతుంటే, కలెక్టరు ఆర్.డి.ఓ.ను [illegible]. ఆర్.డి.ఓ. తహ
శీల్‌దార్‌ను అడిగితే తహశీల్‌దార్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్స్ అందరు [illegible]
ఆఫీసర్స్ మీద పడి బలవంతంగా వసూలు చేయమని [illegible] పెట్టు
కొన్నారు [illegible] శిస్తు వసూళ్ల [illegible] హైకోర్టులో 14,1[illegible] కేసులు
దాఖలు అయినవి దాఖలై రెండేళ్ళు అయినా, [illegible] రాలేదు.
ఎప్పుడు విచారణ అవుతుందో తెలియదు [illegible] అదనపు
శిస్తుల చట్టం న్యాయసమ్మతంగా, రాజ్యాంగసమ్మతంగా [illegible] చెల్లి
నేరదని, దావాలు వేసిఉంటే, ఆ దావాల విచారణ [illegible] తీర్పు కాక
ముందే ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్లు [illegible] వసూలు
చేస్తున్నారు. ఇనాము గ్రామాలలో ఇరిగేషన్ [illegible] మామూలు పూచీ
టెక్నికల్ అబ్‌జక్షన్‌గాని, ఇరిగేషన్ టాక్స్ మాత్రం టెక్నికల్ [illegible] అనే కొత్త
వాదన యీ గవర్నమెంట్‌కు పుట్టింది. రైతులకు [illegible] శక్తి
లేక, ప్రభుత్వంతో న్యాయస్థానాలలో పోరాడలేని [illegible] గ్రామాలలో
రైతులు బాధలు పడుతున్నారు. ఇరిగేషన్ టాక్స్ వసూలు [illegible] ప్రభు
త్వానికి ఎప్పుడైతే అధికారం వస్తుందో, అప్పుడు ఆ ప్రాంతాలలోని ఇరిగేషన్
సోర్సెస్ మరమ్మతు చేయించవలసినబాధ్యత కూడ లీగల్‌గా ప్రభుత్వం మీద ఉన్నది.
ఇరిగేషన్ సోర్సెస్ మరమత్తు చేసే బాధ్యత నాకు లీగల్‌గా లేదు, టాక్స్‌మాత్రం
వసూలు చేసే బాధ్యత లీగల్‌గా ఉంది అని ఒక శుద్ధ తప్పుడు వాదన చేస్తే, అది
అమాయకులైన ప్రజలను అదరగొట్టి, బెదరగొట్టి, పీడించి వారిని [illegible] దీసే
దానికి ఉపయోగపడుతుంది. ఈ కేసులు వీలైనంత త్వరగా విచారణకు ప్రభు
త్వం శ్రద్ధవహించి, కోర్టులో ఉన్న కేసులు తేలిపోయిన తర్వాత వాడు న్యాయంగా
చేయడం మంచిది. ఈ బడ్జెట్‌లోనే షుగర్ కేన్ మీద పన్ను వేస్తామంటున్నారు.
షుగర్ కేన్‌మీద పన్ను వేయటానికి ఏవిధంగా రైట్ ఉంటుందో నాకు తెలియదు.
ఇరిగేషన్ చట్టంలో, కొత్తగా ఉన్న మన ల్యాండ్ రెవిన్యూ రెండు పంటలు పం
డించిన భూమికి ఇంత, మూడు పంటలు పండించిన భూమికి ఇంత అని—రెండేసి
పంటల ఏరేజిమీద, ఆయకట్టుమీద శిస్తువిధానం పట్టబద్ధంగా సెటిల్ అయిపోయిన
తర్వాత, మళ్ళీ దో ఫసలీ అని ఏక్ ఫసలీ అని పంటలు పండిస్తున్నారు కాబట్టి నీరు
ఎక్కువ వస్తున్నది కాబట్టి, నీటిపన్ను పెంచుతామని చెప్పటం—ఇది యుక్తివాదన
తప్ప, యథార్థమైన [illegible]యమైన వాదన కాదని నేను మనవి చేస్తున్నాను. అక్ర
మంగా మీరు ఎక్కడైతే వసూలు చేస్తున్నారో, అది తగ్గించుకోవటం మీ ధర్మం.

అంతేగాని ఒక ప్రక్క అక్రమంగా వసూలు చేస్తున్న రేటును దేశమంతటికి పెంచామని చెప్పటం అది సరైన వాదనకాదు. ఇది మరింత లిటిగేషన్‌కు, ఆందోళనకు కారణం అవుతుంది ఇప్పుడు బెల్లం ధర పడిపోయిందని దేశమంతా గోలగా ఉంది. ప్రభుత్వం ఇదివరకు బెల్లంధర పడిపోతే, చెరకు పండించిన రైతులకు తగిన రక్షణ కల్పించటానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది, తగిన చర్య తీసుకొంటుంది అని చెప్పింది. ఇప్పుడు బెల్లం ధర తగ్గిపోయింది అంటే, ప్రభుత్వం ఏమీ మాట్లాడటంలేదు. ఇప్పుడు షుగర్ కేన్ మీద మాత్రం టాక్స్ వేస్తామంటున్నారు. అది సరైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. నిన్న శాసనసభలో ముఖ్యమంత్రి గారు ప్రకటన చేసినపుడు నేను శాసనసభలో హాజరుగాలేను. అందుకు నేను విచారిస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు-ఇప్పుడు ఏదో అయిపోయింది, మిడిల్ ఇన్‌కమ్ హౌసెస్ అన్నీ మేము వదలుకొంటున్నామన్నారు.

వదులు కుంటున్నాము అని పుచ్చుకొన్నవారు ఐచ్ఛికంగా చెప్పడం గొప్ప సంగతే. తప్పు అని తెలిసిన తరువాత యిది దొంగ వస్తువు అని తెలిసిన తరువాత వదులు కుంటున్నాను అని చెప్పడం ఈ రోజులలో చాల గొప్ప సంగతే దానిని నేను కాదననుగాని, వదిలితే పుచ్చుకోవడమా ఈ ప్రభుత్వం లేకపోతే వదలని వారికి విడిచి పెట్టడమా, అది ఏదో నాకు స్పష్టపడలేదు. నిన్నటి statement ప్రకారం middle income group houses allotment తప్పుడుగా జరిగింది అనేది తేలిపోయింది. తేలిపోయిన తరువాత వారు ఎవరో వదిలితే వదిలినట్లు లేకపోతే లేనట్లు అనే పరిస్థితి యింత నిస్సహాయ స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది. అంటే Procedure అక్రమం అని తేలిన తరువాత ఆ అక్రమ పద్ధతిలో allot అయిన houses అన్నీ ప్రభుత్వం తిరిగి తనంతట తాను స్వాధీనం చేసుకోవాలి గాని వారు యిస్తే పుచ్చుకుంటాము, లేకపోతే లేదు అనే పరిస్థితి నిన్నటి ప్రకటనవల్ల ఏర్పడింది అని భావిస్తున్నాను. నిన్న ముగ్గురి సంగతి చెప్పారు వెంకట్రామయ్య గారి అల్లుడిగారి యొక్క యిల్లు విడిచి పెట్టారు అని చెపుతున్నారు వెంకట్రా. మయ్యగారి అల్లుడుగారు యిల్లువిడిచి పెట్టడం వెంకట్రామయ్యగారి బాధ్యత ఎలా వచ్చినదో? అయితే వారు యిప్పించి ఉంటే వారు విడిచిపెట్టే హక్కు వారికి సంక్రమించిందేమో నాకు తెలియదు. ముఖ్యమంత్రి బ్రహ్మానంద గారు తన విషయం చెప్పారు. సంజీవరెడ్డిగారి విషయం వారితో మాట్లాడి చెపుతాను అన్నారు. మిగతా సంగతి ఏమి అయినట్లు స్పష్టంకాలేదు. ఇంకా మూడు యిళ్ళు notify కాకుండా అక్రమంగా allot అయినాయి అని శాసనసభలో ఋజువు

అయింది. మిగతా యిళ్ళు వారు వ్యయభరించలేనే మీరు పుచ్చుకుంటారా లేక పోతే ప్రభుత్వం దానిని స్వాధీనం చేసుకుంటారా లేదా అనేది ఆలోచన చేయాలి. Middle income group houses గురించి ఎంత ఖర్చు పెట్టారో నాకు తెలియదు కాని కొంత మంది 70 వేలు అంటున్నారు, కొంతమంది రు. 45 వేలు అంటున్నారు. మొత్తం మీద కోట్ల వేలు, లక్షలు ఖర్చుపెట్టి middle income group houses బస్తీలో కడుతున్నారు. Middle class people యిబ్బందులు తొలగించడానికి పల్లెటూళ్ళలో జనాభా 100కి 80 మంది ఉన్నారు. వారందరు ప్రభుత్వానికి సహకారం చేయాలని ప్రణాళికాంగా ప్లానింగ్ గురించి ఉపన్యాసాలు చెపుతున్నాము. పల్లెటూరులో పేద ప్రజల యొక్క సౌకర్యాల గురించి పేద వాళ్ళు యిళ్ల నిర్మాణం గురించి హరిజనుల యొక్క House sites గురించి కొంత కేటాయింపు ఉన్నది ఏదో కొద్దో గొప్పో చంద్రుడికి ఒక నూలు పోగు మాదిరిగా కొన్ని యిళ్ళకు కొంత కేటాయింపు ఉన్నది గాని మొత్తం సమాజంలో ఉన్నప్పుడు, యిప్పుడు క్రొత్తగా గవర్నమెంటు adopt చేసినటువంటి economic poor గురించి పల్లెటూరులో ఒక తృణమెత్తు అయినా, ఒక చిల్లి గవ్వ అయినా ఖర్చుపెట్టారా వాళ్ళ వసతుల గురించి అని ఆలోచిస్తే అది ఏమీ కనబడదు. అంతే కాదు, ఈ నాడు fire accidents వ బాధలు పడుతున్నటువంటి పల్లెటూరి పేద ప్రజలకు 30 రూపాయలు ఏదో నామమాత్ర relief యిస్తున్నారు. సార్థకంలేనిది. ఇళ్ళ వసతుల గురించి బస్తీలలో చేస్తున్నటువంటి దానిలో సగంవంతు అయినా పావువంతు అయినా పల్లెటూరులో ఉన్న పేద ప్రజల యొక్క గృహనిర్మాణం గురించి కొంత కేటాయింపుచేసి కొంత ప్రయత్నం జరిపించాలని మనవిచేస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

(Sri P Narayana Reddy in the Chair)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, మనం దాదాపుగా ఈ సెషన్ చివరి భాగానికి వచ్చాము రు. 335 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడానికి అధికారం యిస్తూ యిక్కడ బిల్లు తెస్తున్నాము. ఈ సందర్భంలో, ఇంతవరకు స్పీకర్ గారు అట్లాగే staff, press సహకారం చేసినందుకు నేను మొట్టమొదట వారికి thanks చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఈ 335 కోట్ల రూపాయలు ఒక వైపు, యింకో విధంగా రు. 17 కోట్లు అదనంగా మనం ఒప్పుకో బోతున్నాము వెళ్ళగానే ప్రజలు అడుగుతారు మీరు చేసి వచ్చినది ఏమిటి? నెల 15 రోజులు కూర్చున్నారు మాకు ఏమి చేసివచ్చారు అని అడిగితే

ఏమి చెప్పాలో మాకు యింతవరకు అర్థం కావటంలేదు. ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. గవర్నమెంటు కేంద్రప్రభుత్వం చేసిన అవకతవకల ఫలితంగా వడ్డీ రేటు మరింత పెరిగిపోయింది. ఆ తరువాత ఆర్థిక విధానంలో మార్పు ఏమి లేనందువల్ల యింకా అవస్థలు ఏ దేస్థితిలోకి వచ్చినది. దానినుంచి బైట పడేది ఎలాగ అని అడుగుతున్నాను. అందువల్ల ఆ రకంగా మనం ఉత్సాహంగా ఉన్నాము అని చెప్పగలిగిన స్థితిలో లేము. పెద్ద controversy రాష్ట్రంలో వచ్చినది తెలుగు అధికార భాషగా నిర్ణయించాలి అని చెప్పుదాము అంటే చేస్తాము అన్నారు అని చెప్పాలి. Universities సంగతి ఏమిటి అంటే ఇందాక మంత్రి గారు వెంకటేశ్వర యూనివర్శిటీ ఏమి తేల్చుకోలేదు అన్నారు. కాదు వెంకటేశ్వర యూనివర్శిటి 27వ తారీఖున Senate meeting జరిగితే దానిలో ఖచ్చితంగా చెప్పారు. గవర్నమెంటు ఒక policy తేల్చేంతవరకు మేము ఏమి చేయలేము గవర్నమెంటు policy తేల్చేటట్లయితే మేము చేస్తాము అని questions లో జవాబు చెప్పారు. దానికి సమయం ఏమి లేదు. అందుచేత వెంటనే అమలు జరుపకుండా ఇంకా ఎప్పుడో అమలు జరుపుతాము అంటే యిప్పుడు ఉన్నటువంటి ఆవేదన యిప్పుడు ఉన్నటువంటి అవసరం తీరిపోయిన తరువాత అప్రయోజనం అవుతుందని చెప్పుతున్నాను. ఇంక అన్నిటికన్న ప్రధానంగా ఉన్నది Plan అభివృద్ధికి plan వేసుకున్నాంగాని అమలు జరపడానికి మనకు plan లేదు. ఏమి అంటే—మొదటి సంవత్సరం రు. 29 కోట్లు ఖర్చు చేశాము. ఈ సంవత్సరం రు 100 కోట్లు చేయబోతున్నాము. ఇది ఎక్కడి plan అని అడుగుతున్నాను. Administration వ్యవహారం ఎట్లా నడుస్తుంది. దానికి కావలసిన వస్తువులన్నీ ఎక్కడనుంచి create చేస్తారు ఖర్చు చేయడం ఎట్లాగా అనే ప్రయత్నం తప్పితే, production ఏమిటి అనే ప్రయత్నం లేకుండా పోవడం plan యొక్క ప్రమాదం దీనికి జవాబు కేంద్రప్రభుత్వం అని చెప్పవచ్చును. మన ప్రభుత్వానిది కొంత ఉన్నది. కేంద్ర ప్రభుత్వానికి కొంత ఉన్నది. Planning ఎప్పుడైతే current subject అయినదో అప్పుడు ఇద్దరముకూడ బాధ్యత వహించాలి అందరికన్న ముఖ్యంగా దీనికి నష్టం ఏదైన వస్తే ప్రజలు నెత్తిన వేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఇవ్వాల్టివరకు మనం దాదాపుగా ఏ economyలో నడుస్తున్నాము అంటే converting debts into currency ఇది చాల ప్రమాదమైన economy అని చెప్పుతున్నాను. అప్పులు తీసుకు వస్తున్నాము. దానిని సర్దడానికి నోట్లు వేస్తున్నాము దాని పేరు ఏమి అంటారు అంటే converting debts into currency

అయిపోతున్నది production వెనుకబడుతున్నది. Inflation పెరిగిపోతున్నది పోనీ జరిగిన projects అయినా బాగా ఉన్నాయా అని ఆలోచిద్దాము. ఇంత పెద్ద ప్రయత్నం చేస్తున్నటువంటి నాగార్జునసాగర్ గాని యితర ప్రాజెక్టులు గాని యివ్వాళ సిమెంటు కొరతతో ఆగిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 100 ప్రాజెక్టులను సిమెంటు కొరతతో ఆపివేస్తున్నారు అనేటట్లయితే యిది planning అందామా, మరం ముదుక పోతున్నామా, 350 కోట్ల రూపాయలు యిచ్చినది ఏమి అవుతుంది అని నేను అడుగుతున్నాను. నాగార్జునసాగర్ పెద్ద ప్రాజెక్టుగా ఉన్నది. నిన్ననే చెప్పారు మంత్రిగారు మాకు సిమెంటు లేకపోయినట్లయితే పని slackening ఏస్తుందని. అదే పోచంపాడుకు వచ్చినది, వంశధార మరుపు తగిలింది. ఇంక శ్రీశైలం ఉన్నది. 66వ సంవత్సరానికి నాగార్జున సాగర్ యిస్తాము అంటున్నారు 535 level కు కనుక నీరు రాకపోయినట్లయితే మనం యిక్కడ నీరు యివ్వలేము. నాగార్జునసాగర్ లో అంతవరకు నీరు వచ్చినది అంటే శ్రీశైలం ప్రాజెక్టు కట్టడం పునాదులు ఆగిపోవలసిందే ఎన్నిటికి జాస్తి కావడానికి వీలులేదు. ఇవ్వాళ ఉన్నటువంటి పద్ధతిలో planningలో శ్రీశైలం ప్రాజెక్టు ఏమి అయిపోతుంది. అని అడుగుతున్నాను. 66లో యిస్తాము అంటే శ్రీశైలం ప్రాజెక్టు 66లో పూర్తి అగుతుందని విశ్వాసం ఉంటే యివ్వాల్టి వరకు కావలసినటువంటి ఏర్పాట్లు ఏమి చేశారు. రెండు సంవత్సరములలో మొత్తం పునాదులు అంతా నిర్మించగలరా అని అడుగుతున్నాను. ఒకవేళ పునాదులు నిర్మించలేరో శ్రీశైలం ప్రాజెక్టు శాశ్వతంగా మరుపు అయినా కలగాలి. లేకపోయినట్లయితే నాగార్జునసాగర్ కు నీళ్ళు అయినా యివ్వలేని స్థితికి రావాలి. దానివల్ల ఏమి జవాబు చెప్తారు? అది ఏమైనా technicalగా ఆలోచించడం లేదు. అంతా ఉషారుగా ఉన్నదని అభినందిస్తున్నాము.

తరువాత కట్టడాలు నిర్మిస్తాము. ఏకొన్ని కట్టడాలు నిర్మిస్తున్నాము ఎందువల్ల కట్టడాలు పడిపోతున్నాయి రోడ్లు పాడైపోతున్నాయి. బ్రిడ్జిలు పాడైపోతున్నాయి మద్రాసు రాష్ట్రంలో ఉన్నాము కనుక ఆ ఫలితంగా వచ్చినది అంటున్నారు. మద్రాసు రాష్ట్రంలో ఉండగా ఆంధ్రులకు అన్యాయం జరిగిందని నాకు తెలుసు. దానికోసం పోట్లాడబట్టే రాష్ట్రం సాధించుకొన్నాము పైటికి వచ్చాము. అంతవరకు ఉన్నటువంటి నేరం అంతా వాళ్ళది Hyderabad—Vijayawada Road ఎవరు వేశారు? Hyderabad Kurnool Road ఎవరు వేశారు? సంకిలి bridge ఎవరు కట్టారు దంకవాడ bridge ఎవరు కట్టారు మొన్నటి రోజున

నాగార్జునసాగర్ bridge పడిపోయింది ఎవరు కట్టారు? ఇదంతా మన అసమర్థత యొక్క స్వరూపం కాదా? మనం పెడుతున్నటువంటి డబ్బుదుర్వినియోగం కాదా? Constructions అన్నీ ఎప్పటి కప్పుడు checking కావడానికి యిదివరకు మాదిరి assessment కాకుండా ముగ్గురు experts-always touring ఎక్కడ ఏమి జరుగుతోందో చూచి alertగా ఉండగలిగిన కమిటీ ఒకటి వేయడం అవసరం ఉన్నది. వారు expertsగా ఉండాలి. శాసన సభాసభ్యులనుంచి ఒకరు Engineers నుంచి ఒకరు audit account తెలిసిన ఒకరు, ఈ ముగ్గురిని కలిపి ఒక కమిటీ వేస్తే వాళ్ళు ఏపూట కాపూట ఏమి జరుగుతోందో కనుక్కుంటే గతి ఉన్నది గాని లేకపోతేలేదు అని చెపుతున్నాను. ఆ తరువాత, పంచాయితీ రాజ్యం మాకు చాల ఉత్సాహంగా ఉన్నది అనుకుంటున్నాము. దాని finances ఏస్థితిలో ఉన్నాయో తెలియదు. Audit ప్రారంభించాము అన్నారు. ఇంతవరకు రాలేదు. 5 సంవత్సరాలు అయిన తరువాత audit ప్రారంభిస్తే దాని గతి ఏమి అవుతుంది అని అడుగుతున్నాను. దానికి యివ్వవలసిన డబ్బు విషయంలో మనం మొత్తం assist చేసుకోవలసిన అవసరం ఉన్నది Central Government ఎట్లా అయితే Finance Commission వేస్తున్నదో five yearsకు ఒకసారి Statutoryగాను, కమిషన్‌గాను రెండు పద్ధతులలో పంచాయితీరాజ్య Finance Commission అని ఒకటి వేసి resources requirements కూడ నిర్ణయించాల్సిన అవసరం ఉన్నదని చెపుతున్నాను

మనకు public debt వుంది. 360 కోట్ల రూపాయలు అవుతున్నది. ఈ అప్పు తీసుకురావడం తప్పు అనడంలేదు. కాన్‌స్టిట్యూషన్‌లోని 299 ఆర్టికల్ ప్రకారం శాసనసభ అంగీకారం కావాలి. ఆస్ట్రేలియా కాన్‌స్టిట్యూషన్‌కు మనం దగ్గరగా వున్నాం. కాన్‌స్టిట్యూషన్ ప్రకారం శాసనసభ ముందు పెట్టండని నిన్నగాక మొన్న Public Accounts Committee చెప్పింది. అదే సెంట్రల్ గవర్నమెంటు చెప్పింది. పర్మిషన్ తీసుకోవడం అవసరం. 35 కోట్ల రూపాయలు వడ్డీల క్రింద refund చేస్తున్నాం యీ రోజున. తెచ్చేదిఎవరికో, పంచి పెట్టేది ఎవరికో ఈ శాసనసభకు తెలుసుకునే అవకాశం లేకపోతే 320 కోట్ల రూపాయలు దేని క్రిందకు పోతుందో ఏమిటో కంట్రోలు ఏమైనా వుంటుందా? అనిఅడుగుతున్నాను. అందువల్ల తగు విధిగా మనకు యివ్వవలసిన అవసరం వున్నది. ఇప్పుడు ఫైనాన్స

కమిషన్ నడుస్తున్నది [illegible] ఆంధ్రుల [illegible] [illegible], [illegible] చెప్పి యున్నారు. ఎందువల్ల ఫైనాన్స్ మినిస్టర్ [illegible] [illegible] చెప్పి [illegible]. Please come, all South Indian representatives are received here. I said; మాకు ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది, [illegible] వుంది. మా State [illegible] hospitality యివ్వకపోతే అన్యాయం [illegible] [illegible]; [illegible] ఢిల్లీకి వస్తాను గాని [illegible] [illegible] అని [illegible] చెప్పి [illegible]. ప్రభుత్వాన్ని అడుగుతు[illegible] [illegible] [illegible] ఢిల్లీ కైనా పిలిపించుకోవచ్చునండి లేకపోతే వారిని [illegible] వారు requirement యిచ్చారు, [illegible] [illegible] [illegible]. 19 కోట్ల రూపాయల అప్పు కలెక్టు చేయకుండా వున్నది [illegible] అదంతా పెద్ద పెద్ద వారి వద్ద వున్నది. ఇంతంత over dues వసూలు చేయక పోవడానికి [illegible] కారణం ఏమిటి? ఎందుకు చేయడంలేదు? Industrial Development క్రింద ఆ [illegible] మిల్లు. మన డబ్బు పెట్టి నిర్మించుకున్నది ప్రభుత్వం [illegible] [illegible] అమ్మేసింది ఏమైన outrate payments [illegible]. లేదు. [illegible] deferred payment కాంట్రాక్టు, అగ్రిమెంటు [illegible] [illegible] అమ్మకం మరియు business minded [illegible] [illegible] [illegible] తున్నారు ఏమిటీ వ్యవహారము? [illegible] [illegible] [illegible] [illegible] అగ్రిమెంటు లేకుండా వారికి handover చేయడం [illegible] [illegible] పరిస్థితి [illegible] విషయం ఆలోచించండి. మనకు [illegible] [illegible] కార్పొరేషన్స్‌గాను, బోర్డులుగాని వున్నవి. వాటిపై మనకు కంట్రోలు లేదు. వాటిని అటానమస్ [illegible]. మీకు ఒక ఉదాహరణ చెబుతాను రామకృష్ణా సిమ్మెంటు వారు ఎలక్ట్రిసిటీ క్రింద మనకు 21 లక్షల రూపాయిలు యివ్వవలసివుంటే దీనిని ఎందుకని 11 లక్షలకు తగ్గించవలసి వచ్చింది? ఈ ప్రెసిడెంటు, బిజినెస్ మన్ ముందు ఒక రాత్రి కూర్చున్నారట. తెల్లారేప్పటికి అగ్రిమెంటుకు వచ్చేశారట. "అటానమస్" అంటే తగ్గించడమేనా? ప్రభుత్వం యీ విషయంలో ఏమిటి చేసింది Public Accounts committee వ్రాసింది Estimates committee వ్రాసింది. ఇందాకనే అయ్యపురెడ్డిగారు చెప్పారు. Public Account Committee, Estimaties Committee చెప్పిన విషయాలు పరిశీలించడానికి యిన్నాళ్లు తీసుకుంటే మొత్తం వృధా అయిపోతుంది ఇవాళవున్న Finance Minister ఒకప్పుడు Estimaties Committeeలో వున్నవారే. అప్పుడు వారు అడిగిన విషయాలను అమలు జరిపే సదవకాశం వారికే యిప్పుడు కలిగింది వారు అందుకు ప్రయత్నించాలని చెబుతున్నాను.

ఉద్యోగాల విషయమై 55 సంవత్సరాలు, 60 సంవత్సరాలు అని చెబుతూ పెద్దవారిని తీసుకుంటున్నాం అని చెబుతూ ఒక ఆశ్చర్యమైన G O ఇచ్చారు. G O. No 6GA 1 dt 2nd January సరిదద్దు ఉద్యోగాలలో ఉండానికి 23 సంవత్సరాలు వయస్సు సమితి పు చెట సంవత్సరం [illegible] SSLC ఉద్యోగాలలో [illegible] రెండు సంవత్సరాలు [illegible] నిరుద్యోగులైపోవడం జరిగింది Old generationకు ఇవ్వడం Younger generationకు వెళ్లిపోవడం న్యాయం కాదని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. [illegible] ఉద్యోగాలు ఇవ్వడం న్యాయం [illegible], Estimates Committee [illegible] చేసినది రామకృష్ణగారి ఉద్యోగం నుంచి తొలగించమని. [illegible] 2 సంవత్సరాలు extension ఇచ్చారు! మరొక దానికి [illegible] ప్రయత్నిస్తున్నారు [illegible] Estimates Committeeని [illegible] గౌరవించడం జరుగు [illegible] అనుకుంటున్నాను.

ఇంక మన budgeting system [illegible] department wise budget [illegible]. మహారాష్ట్ర Finance Minister గారు వారి స్పీచ్ లో ఒకమాట అన్నారు. — Government has therefore decided in consultation with the Estimates Committee to frame the Annual Budget department – wise with effect from the financial year 1965-66 instead of major head-wise and to present the demands for the voting of the Legislature according to administrative departments of the Government and according to portfolios of the Ministers. అని చెప్పారు. ఇది ఎందుకు చెప్పానంటే -M. R. అప్పారావుగారి cultural affairs [illegible] ఆంధ్రుల చరిత్ర [illegible] miscellaneous లోకి తీసుకురావడం జరిగింది. అలాగే motor industry [illegible] పరిస్థితి [illegible] జవాబు చెప్పడానికి లేకుండాపోయింది ఇలా చెప్పాలంటే చాలా [illegible] వస్తుంది. అందువలన యీ budgetingలో [illegible]. కొంత మార్చారు దీనిని మొత్తంగా over haul చేయవలసివుంది [illegible] ముఖ్యమైనది. మార్చి [illegible] అనివరుగెత్తడం, [illegible] జులైలో వుండడం [illegible] adjust చేయడానికి spend, spend అని టెలిగ్రాం ద్వారా చెప్పుచుంటున్నారు దీనివల్ల [illegible] అవుతున్నది. [illegible]

అక్టోబర్ ఒకటవ తేదీ నుండి financial years గను ఏర్పాటు చేసినట్లయితే working season అంతా అయిపోయి, slack seasonలో సర్దుకోడానికి వీలు వుంటుంది అంటే యితర ప్రాంతాలు ఒప్పుకోలేదు అన్నారు. దీనిపై గవర్నమెంటు stress చేయవలసివుంది.

పరిపాలనా సంస్కరణలు చేస్తున్నాం అన్నారు. బడ్జెటును 12 కోట్లనుండి 332 కోట్ల వరకు మనం తీసుకెళ్ళినా administrationsలో efficiency తీసుకు రాకపోతే లాభంలేదు అందుకు యీ పద్ధతిని మార్చాలని చెబుతున్నాను.

చివరిగా ఒక విషయం చెప్పవలయునను కుంటున్నాను. మీటింగు అయిపో తుంది, యిళ్ళకు వెళ్ళిపోతాం అయితే మనంచేసింది ఏమిటి మన నియోజక వర్గా లకు అని అంటే నేను నిన్న Finance Ministerగారు డిన్నర్ యిచ్చినప్పుడు చెప్పాను. మా అక్కౌంట్‌లోకి వచ్చేది ఆ డిన్నర్, మీ అక్కౌంట్‌లోకి వచ్చేది 365 కోట్ల రూపాయిలు. ప్రజలు అడిగితే డిన్నర్ తీసుకున్నాం అని చెప్పడం తప్ప వారి Tableమీదకి యింకేమి వెళ్ళదు. వారి ధరలు తగ్గవు. 15%కు పైగా State లో వున్న waste తగ్గదు. దీనిని గనుక కంట్రోలు చేయగలిగినట్లయితే, దీనిని అడ్మినిస్ట్రేషన్ వైపు మరలిస్తే యింకా ఎక్కువ అభివృద్ధి అవకాశం వుంది. ఇంక, ఎవరెవరికి ఎంతెంత అప్పుయిచ్చారో చెప్పమంటే చెప్పరు. ఇంక శాసనసభకు వున్న అధికారం ఏమిటి? డబ్బు ఎవరివద్ద తెచ్చామో చెప్పండి, ఎవరెవరికి ఎలా యిస్తున్నామో చెప్పండి. ప్లానింగ్ విషయం చెబుతున్నారు. అందులోని పొర పాట్లు తిరిగి కూర్చుని ఆలోచించుకో వలసివున్నది. ఈ సంవత్సరం మూరుకోట్ల రూపాయిలు ఖర్చు చేస్తాం అంటున్నారు. మొదటి సంవత్సరం 46 కోట్ల రూపా యిలు ఖర్చు చెయ్యలేక పోయారు కాబట్టి దీనిని ఎట్లా చేస్తారు? 4వ ప్రణాళికలో మనకు కావలసిన విధంగా plan వేసుకోవడానికిగాను, దానికి అవసరమైన make up యిప్పుడే చేసుకోవాలి. లేకపోతే భవిష్యత్తు మనని క్షమించదు. అప్పుచేసిపప్పు కూడు తింటే క్షమించదు. పొరపాట్లు మనకు మిగిలిపోతాయి, అప్పులు ముందు తరాల వారికి మిగులుతాయి. అందువలన అది జ్ఞాపకం వుంచుకుని మనం అధిక త్యాగాలతో, ఉన్నతస్థాయికి పోవాలని చెబుతూ, మీకు thanks చెబుతూ విర మిస్తున్నాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు:—అధ్యక్షా, ఆర్థిక మంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు ప్రవేశపెట్టిన అప్రోప్రియేషను బిల్లును నేను హృదయపూర్వకంగా

బలపరుస్తున్నాను ఒక నెలరోజుల క్రిందట ప్రారంభమైన యీ సమావేశములో ఇది చివరిరోజు అయినప్పటికీ ఇది చాలా ప్రధానమైనరోజు అని నేను భావిస్తున్నాను ఈ నెల రోజులలో మనం అనేక డిమాండ్సు మంజూరుచేశాము. వాటిని రేపు ఒకటవ తేదీనుంచి ఖర్చు చేయవలసిన బాధ్యత వారిమీద వున్నది వారు తప్పకుండా యీ బాధ్యత నిర్వహిస్తారనడంలో సందేహం ఏమీలేదు. ఈ బడ్జటు ప్రవేశపెట్టినప్పుడే 50 పేజీల ఉపన్యాసం విన్న తరువాత నాకు కలిగిన ప్రథమ రియాక్షను It is typical Dr. Chenna Reddy's budget, You have taken the entire wind from the sails of the opposition. ఈ 30 రోజులనుంచి జరిగిన చర్చలుచూస్తే అది యదార్థమని తేలింది. నేను చెప్పాను కనుక నిజంగా వున్నదని నేను అభిప్రాయపడంలేదు కాని అది యీవేళ ధృఢీకరణ అయింది. ఈ కోర్స్ ఆఫ్ డిబేట్స్‌లో హౌసింగ్ బోర్డు వ్యవహారంలో నోటిఫికేషను లేకుండా అలాట్ చేశారనే సెన్సేషను, హీట్ క్రియేట్ చేయడానికి అపోజిషను సెయిల్స్‌లోకి కొంతగాలి పోసైన మాటనిజమే. అయినా, ముఖ్యమంత్రిగారు ఎక్కడైతే రీజను వుందో అక్కడల్లా వెంటనే రియాక్ట్ అయి— ఇప్పుడు వాటిని రిలెంకిష్ చేస్తున్నారు కనుక అఖిల భారతదేశంలో మన ప్రభుత్వం ముఖ్యంగా మంత్రివర్గం యొక్క పేరు పెంచినందుకు వారిని అభినందిస్తున్నాను మెజారిటి వున్నప్పటికి, రియలిస్ట్‌గా వుండి, రీజన్ వున్నచోట్ల రెస్పాన్స్ చూపిస్తున్నట్లు వుంటున్నారు ఈ సందర్భంలో నేను రెండు మూడు విషయాలను ఆర్థికమంత్రిగారి దృష్టికి తీసుకువద్దామని అభిప్రాయపడుతున్నాను. అప్రోప్రియేషన్‌వారు సక్రమంగా చేస్తారనే ధైర్యం, నమ్మకం వుందని చెప్పాను. కాని, గత అనుభవంచూస్తే 61—62 వ సంవత్సరం అప్రోప్రియేషను అకౌంట్సు —మంజూరు చేసిన 53 పద్దులలో 42 పద్దులలో ఖర్చుచేయలేక సరెండర్ చేసింది. అసెంబ్లీ మంజూరు చేసిన మొత్తం ఖర్చు చేయలేకపోయారు. పది పద్దులలో మాత్రం మంజూరుచేసిన మొత్తంకంటె ఎక్కువ చేయగలిగారు సరెండర్ యీజ్ లెస్ దాన్ గ్రాంటెడ్ ఆర్ అప్రోప్రియేటెడ్ అనేదాంట్లో—23 కోట్ల 9 లక్షల 428 రు.లు సరెండర్ చేశారు. 4 కోట్ల 4 లక్షల 79 వేల 50 రు లు అదనంగా ఖర్చుచేశారు. 23 కోట్లలో 4 కోట్లు తీసేసినట్లయితే దాదాపు 18 కోట్ల బాక్ లాగ్ — అనెంప్లాయిమెంట్‌లో వున్నట్లే — ఖర్చులో కూడ వుందని కనబడుతోంది. 62—63 సంవత్సరం అప్రోప్రియేషను అకౌంట్సు చూసినా యీ విధంగానే కనబడుతోంది. కొంత మొత్తం — 9 కోట్లు తగ్గింది కాని బాక్‌లాగ్ లేకుండా వుండడం జరగలేదు దమ్మిడికూడ నిలవ వుండకుండా ఖర్చుచేయడం

సాధ్యం కాదు — ప్రాక్టికల్స్ పాలిటిక్స్ కాదు అని చేసుకొంటూ వస్తున్నాను. పబ్లిక్ అక్కౌంట్సు కమిటీలో అక్కౌంట్సు స్క్రూటినీకి వచ్చినప్పుడు ఆయా డిపార్టుమెంటులవారు ఏవేవో కారణాలు చెబుతారు — ఫారిన్ ఎక్స్చేంజి లేక, ఇతర దేశాలనుంచి రావలసిన సామాగ్రి రాక. వచ్చే సామాగ్రి సరిగా రాకుండా పడి వున్న సంఘటనలుకూడ వున్నాయి. డాక్టరు చెన్నారెడ్డిగారికి తెలియనిదేమి లేదంటే — 65–66 సంవత్సరంలో వారు చక్కగా ఏర్పాటు చేసిన 35 కోట్ల రూపాయలు వచ్చే సంవత్సరానికి — అంతా ఖర్చుచేయడానికి అవకాశం వుండదనుకోండి — పరిపూర్తిగా ఖర్చు చేయవలసిన అవసరంవుంది. వారు తప్పకుండా అంగీకరిస్తారని అనుకుంటున్నాను. అది పూర్తి చేసిన రోజునే మనం వాంఛిస్తున్న సోషలిస్టు పాటర్న్ త్వరగా మన ప్రజల్లో రావడానికి అవకాశం వుంది వావిలాల గోపాలకృష్ణయ్యగారు నియోజకవర్గాలకు వెళ్లి ఏమి చెప్పాలి అంటున్నారు. ఏమి చెప్పాలో వారికి తెలుసు — లాంఛనంగా అడిగారు. మంజూరు చేసినడబ్బు సక్రమంగా ఖర్చు కావడం ఒక బాధ్యత, ఖర్చుచేస్తున్న డబ్బు ప్రొడక్టివ్ ఇన్వెస్టుమెంటుగా వున్నదా లేదా ఏమి రిటరన్స్ వస్తున్నాయిఅని చూడాలి. మన స్టేటుకు సంబంధించినంత వరకు హైయస్టు ఇన్కం — 11 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేది ఎలక్ట్రిసిటీ బోర్డు. దాని అక్కౌంట్సు పరిశీలిస్తే — నష్టం వుంది. 1968 వ సంవత్సరం వరకు యీ నష్టం వస్తూనే వుంటుందని దానికి సంబంధించిన ఎక్స్పర్ట్సు పబ్లిక్ అక్కౌంట్సు కమిటీలో చెప్పడం జరుగుతోంది. అట్లాగే, నెక్స్టు బిగ్గెస్టు కార్పొరేషన్ — అటానమస్ బాడీ — ఆర్.టి.సి. దానికి 7–9 కోట్ల రూపాయల రెవేజు వస్తున్నది. 64–65 వ సంవత్సరానికి నెట్ లాస్ 8 లక్షలకు తగ్గించుకుంటున్నారు. సంతోషం. ఇన్వెస్ట్ చేసిన మొత్తంమీద రిటరన్స్ నష్టం అయితే మన ప్రభుత్వం నెహ్రూగారి నాయకత్వంక్రింద దేశానికి సోషలిస్టిక్ పాట్రన్ ఆఫ్ సొసైటీ ప్రసాదిస్తామన్నారు. అది వెనువెంటనే — నౌ అండ్ హియర్ — చేసినట్లయితే దేశంలో దారిద్ర్యం తప్ప ఏమీలేదు. అందువల్ల, ఎక్కువ ఇన్వెస్ట్ చేసి, దానివల్ల ఇంక్రీజ్డ్ వెల్త్ తెచ్చి ఆ తరువాత సోషలిస్టిక్ పాట్రన్ తెస్తే జయప్రదమవుతుందని దూరదృష్టితో చేశారు, సంతోషమే. ఇన్వెస్టిమెంటుకు కావలసినంత డబ్బు దొరకడం లేదు. దొరికిన డబ్బు ఖర్చుచేయలేకపోతున్నాము. ఖర్చుచేసిన మొత్తంమీద రిటరన్స్ సరిగా రావడంలేదు నాకు సందేహమే లేకుండా. ఆ దోళనకూడ ఏమంటే — యీ సోషలిస్టిక్ పాట్రన్ ఆఫ్ సొసైటీ 75 కు కాదు 85 కు అయినా వచ్చే అవకాశంవుందా అని, డాక్టర్ చెన్నారెడ్డిగారికివున్న శక్తి సామర్థ్యాలను, ప్రతిభనుగురించి నాకువున్న యీకొద్ది టైములో చెప్పవలసిన పనిలేదు. వావిలాల

గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు ఎస్టిమేట్స్ కమిటీ చైర్మనుగావుండి బ్రహ్మాండమైన పనిచేశారని చెబుతున్నారు. పబ్లిక్ అక్కౌంట్సు కమిటీరిపోర్టులు—ఎస్టిమేట్స్ కమిటీరిపోర్టులువారిదృష్టికి తెచ్చిన 23కోట్ల బాక్ లాగ్ దృష్టితో పెట్టుకొని—ఇప్పుడున్న అడ్మినిస్ట్రేటివ్ మెషినరీతో యీ శబ్బంతా ఖర్చు చేయాలంటే ఈ మెషీనరి చాలదు, కెపాసిటి చాలదు—మెషీనరీని పెంచవలసివుంటుంది. దేశంలో నిరుద్యోగ సమస్య విలయతాండవమాడుతోంది. బాక్ లాగ్ వున్నదనుకుంటున్నాము. ఈ ప్లానులోవున్న బాక్ లాగ్ వచ్చే ప్లానులో అబ్జార్బ్ అవుతుందనుకుంటున్నాము. వచ్చే ప్లానులో వచ్చే బాక్ లాగ్ ఆ తరువాత ప్లానులో అబ్జార్బ్ అవుతుందనుకుంటున్నాము. మూడుప్లానులు అయిపోయాయి. బాక్ లాగ్ ఇట్లాగేవస్తోంది. It is continuing, persisting and hunting after us నాలుగవ ప్లానులో సాల్వ్ అవుతుందనే కాంప్లసెంట్ వ్యూ తీసుకోకుండా — అనెంప్లాయిమెంటు విలయతాండవం చేయడానికి గల కారణాలను గురించి ఒక కమిటీని వేయాలని కోరుతున్నాను మనం అనేక కమిటీలు వేస్తున్నాము ప్లానింగ్ కమిషనువారు Fourth Plan will generate so many jobs. Third Plan will generate so many jobs. అని ఏవిధంగా చేస్తున్నారంటే స్యాంపుల్ సర్వేచేసి చెపుతుండవచ్చు. రెండవది ప్రొఫెసర్ కీన్స్ థీరీ — ఇన్ని కోట్లు పెడుతు వుస్తు యిన్ని జాబ్స్ తప్పకుండా వుండాలనే ఒక థేరీమీద హైపొతెటికల్ గా పర్క్ చేస్తున్నారే తప్ప నిజంగా గ్రామసీమలకు వెళ్లి అండర్ ఎంప్లాయిమెంట్, అనెంప్లాయిమెంట్ ఎంత వున్నాయి — అర్బన్ ఏరియాలో ఎడ్యుకేటెడ్ పీపుల్ ఎంత వుంది అనేది — దురదృష్టవశాత్తు ఇంజనీర్లు, డాక్టర్లకు కూడ అనెంప్లాయిమెంట్ వుంది. యువకులలో ఫ్రస్ట్రేషన్ రాకుండా వుండాలంటే, ఆత్మహత్యా విధానం తగ్గించాలంటే — చదువుకున్నవారికి వెంటనే ఉద్యోగం దొరకకపోతే ఫ్రస్ట్రేషన్ రావడానికి అదే కారణమని డాక్టరుగారికి నేను ప్రత్యేకం చెప్పవలసిన పని లేదు. లాంఛనంగా కాకుండా జవాబు — వారు సీరియస్ గా తీసుకోవడం లేదని నా అభిప్రాయం కాదు ఎందుకు యింత గట్టిగా చెబుతున్నానంటే యీ విషయం ఒకసారి మాట్లాడినప్పుడు ఒక పెద్ద ఉద్యోగిగారు మీరు చెప్పిన అనెంప్లాయిమెంటు గ్రామాలలో ఎక్కడా లేదన్నారు. అండర్ ఎంప్లాయిమెంట్ వున్నమాట అయినా వారు ఒప్పుకున్నారు. టుదట్ ఎక్స్టెంట్ అయినా సంతోషం అని చెప్పాను. నిన్న పేపర్లో కేంద్రంలో కూడ ప్లానింగు కమిషనుకు, అగ్రికల్చర్ మినిస్ట్రీకి — ఇంకా కొంత సీనియర్ సివిల్ ఆఫీసర్సుకు ఎట్లా డిఫరెన్సు వచ్చిందో వచ్చింది. అమెరికన్ రిసెర్చివారి ప్రకారం

151 మిలియనులకు లేక్ – కంట్రీసైడ్‌లో అనెంప్లాయిమెంట్ వున్నది, అర్బన్ ఏరియాలలో 20 మిలియను ప్రజలకు అనెంప్లాయిమెంటు వుంది. దామాషా చూస్తే – ఐ యామ్ సారీ, నాకు లెక్కలు బాగా రావు – మిలియను లైనా రూరల్ ఏరియాలో వుంటారు రెండు మిలియనులైనా అర్బన్ ఏరియాలో వుంటారు అందువల్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. హైదరాబాదు నగరంలో అనెంప్లాయిమెంట్ ప్రాబ్లెమ్ సాల్వ్ చేయడానికి [illegible] లక్షలు కేటాయించారు. కొందరు ఉద్యోగస్థులను వేశారు, [illegible] జరిగినట్లు లేదు. ఎడ్యుకేషన్ బడ్జెటులో – A department was created to relieve unemployment among the educated people. దాని ఫలితాలు కూడ ఎక్కువగా వున్నట్లు లేదు. కనుక మంత్రి చెన్నారెడ్డిగారికి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. పబ్లిక్ డెట్స్ గురించి వావిలాల గోపాలకృష్ణయ్యగారు, పూజ్యులు విశ్వనాథంగారు చెప్పారు. చెన్నారెడ్డిగారుకూడ వారి సలహా పాటిస్తామన్నారు. అయితే, ఎప్పుడు పబ్లిక్ డెట్ తీసుకోవాలో టరమ్స్ ఎట్లా వుండాలో చూస్తే – యీ జనరేషనే కష్టపడవలసివస్తోంది స్వరాజ్యపోరాటంలో త్యాగాలు చేసినది యీ జనరేషనువారే – భావిజనరేషన్ల కోసం ఇంకా ధరలు, పన్నులు భరిస్తూ కష్టపడవలసిన బాధ్యతకూడ వీరిమీదే వుంది. డాక్టర్ జె. సి. కుమారప్ప గురించి ప్రత్యేకం పరిచయంచేయవలసిన అవసరంలేదు. ఆయన Clive to Keynes అన్న చిన్న గ్రంధంలో చెప్పినది మంత్రి చెన్నారెడ్డిగారి దృష్టికి తెస్తున్నాను. ఎప్పుడు public debt చేయాలి, terms of public debt ఏవిధంగా వుండాలి అనే విషయమై వారు చెప్పింది ఒకమాటలో చెబుతాను Future generations benefit కోసము ఏ అప్పుచేయిస్తే చేస్తున్నామో ఆ అప్పు తీర్చే బాధ్యత future generations మీదనే వుండాలి; terms of loans stipulate చేసేటప్పుడు ఇపుడున్న generation మీద భారం తగ్గేలా వుండాలి. మచ్చుకు చెబుతాను, మన ప్రభుత్వానికి దాదాపు 434 కోట్లు public debt వున్నది, దానిపై తొమ్మిది కోట్లువరకు వడ్డీ కడుతున్నాము. Additional land revenue మీదవచ్చే డబ్బు అంతా వడ్డీక్రిందనే పోతోంది భావి generations కోసం అంతా చేస్తున్నాము. సర్ ఆర్థర్ కాటన్‌గారు 100 సంవత్సరాల క్రితంచేసిన దానికి ఈనాడు ఎట్లా benefit పొందుతున్నామో వీటి ఫలితంకూడా వచ్చే generation లో వస్తుంది. ఈ అప్పునుకూడా future generation తీర్చడానికి spread చేస్తే ఈ generation వారికి strain తగ్గుతుందని మనవిచేస్తున్నాను. కుమారప్పగారు చెప్పింది చదువుతాను—It is not always possible to meet the

expenditure out of revenue Often the State has to incur expenditure, the benefit of which will only accrue to the public in the years to come In such cases, it is obviously not fair to ask the citizens to pay for the benefit of the future in a lumpsum. రేపు రానున్న బడ్జెటు సంవత్సరంలో ఎ౯ కోట్ల రూపాయలకు గవర్నమెంటు loan float చేయబోతోంది కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకోవాలి. ఎన్ని లోన్సు చేస్తున్నా ఆందులో ఎక్కువ భాగం నిన్న చేసిన అప్పు తీర్చడానికే పోతున్నాయి కాని ప్రొడక్షన్‌లోనికి డైరక్టుగా వెళ్లే అవకాశం లేదు. డాక్టర్ చెన్నా గారు దానిని మనస్సులో ఉంచుకొని unemployment relieve చేయడానికి loans incur చేసే policy తీసుకోవాలని కోరుతున్నాను. Appropriation accounts లో 23 కోట్లు back log ఉందని అనుకుంటున్నారు. కారణం machinery లేదన్నారు. Ford foundation కు చెందిన ఆపిల్ బీ అనేవారు మన బడ్జెటు system చాలా lose గా ఉందనే విషయం మన దృష్టికి తెచ్చారు ఆయన ఏమి చెప్పారంటే—

"This whole system requires the agencies to submit many schemes they have little hope of being able to put into action. It establishes a pattern of poor cost estimates and poor budgeting which in turn are justifications for detailed financial intervention. There is another element in the picture that deserves much attention. The Ministries, knowing that Finance will reduce their requests, are given to loose and extravagent estimates of cost They are given positive encouragement to do this. When a particular Ministry submits a tightly estimated project, Finance has complained, "You put us in a difficult position by making it so hard for us to reduce your figures'. Actually a tight and sound estimate should be encouraged in every way possible, and endorsed by quick and unmodified approval. Conversely the loose estimate should be over-penalised. The primary responsibility of Finance should be to encourage and to stimulate good budgeting in the agencies and its whole review should be based on a sampling analysis which constitutes a search for poor budgeting. If the sample

reveals good budgeting, the request should be given maximum approval."

Page 22, Re examination of India's Administrative system with special reference to Administration of Government's industrial and commercial enterprises by Paul H. Appleby.

అలా కాకుండా బడ్జెటింగ్ సమయంలో lost [illegible] figures చూడడానికి Financial Adviser దగ్గరకు పోవాలంటున్నారు [illegible] ఒక flow చూపిస్తున్నారు, దానితో మార్చి [illegible] పోతుంది, దానితో backlog వస్తుంది. ప్రొఫెసర్ ఆపిల్‌బీగారు చెప్పినట్లు, బడ్జెటు frame చేసేటప్పుడు healthy principle follow అయితే శాసనసభ [illegible] చేసిన [illegible] ప్రకారం డిపార్టుమెంటు అటువంటి [illegible]లు లేకుండా, హద్దులు దాటకుండా ఖర్చు చేస్తే [illegible] కుండా బడ్జెటులో provide చేసిన appropriation ఖర్చు అవడానికి అవకాశం ఉంటుందని తమ దృష్టికి తెస్తున్నాను

శ్రీ కె. నాగయ్య (అచ్చంపేట):—అధ్యక్షా, శాసనసభ [illegible]0 రోజులకపైగా జరుగుతోంది, చాలా విషయాలు చర్చించారు ; చర్చిస్తున్నారు. రాష్ట్రం మొత్తం మీద కొన్ని జిల్లాలలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. నా దృష్టికి వచ్చినపుడుకూడా ఉద్యోగులు మాత్రం అన్యాయాలను అరికట్టకుండా ఉంటున్నారు, సేల్సుటాక్సు గురించి చెప్పదలచుకున్నాను, మా గుంటూరు జిల్లాలో ఆ డిపార్టుమెంటువారు పట్టణాలలో ఉండే వ్యాపారస్థుల దగ్గర 80 లక్షల రూపాయలు అక్రమ వసూళ్లు మొదలుపెట్టి ఈ పాటికి పూర్తి చేసే ఉంటారనుకుంటున్నాను. అక్కడ షావుకార్లు 15 రోజులుగా గగ్గోలు పెడుతున్నా సేల్సుటాక్సు డిపార్టుమెంటు వెంటాడి తరిమి వసూలు చేస్తూనే ఉన్నది, సేల్సుటాక్సు యాక్టు ప్రకారం సేల్సుటాక్సు ఆఫీసర్లు రెండు పద్ధతుల ప్రకారం వసూలు చేస్తున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఇట్లాగే ఉంటుంది. A 2 return forms తీసుకుని వాటిని fill up చేసి ఆ నెల taxను తరువాత నెల 25వ తారీఖు లోపల చెల్లించడమనేది ఒక పద్ధతి, Latest assessmentను 12 భాగాలు చేసి 12 instalments ఏ మాసానికి ఆ మాసమే ప్రతినెల 10 తారీఖుకు చెల్లించడమనేది రెండవ పద్ధతి, ఈ రెండు పద్ధతుల ప్రకారం వసూలు చేస్తున్నారు, ఈ రెండు పద్ధతులకు భిన్నంగా

వసూలు చేయడం అంటే చట్టానికి విరుద్ధం అవుతుంది ఆ రకమైన pressure వారు తీసుకు రావలసిన అవసరం లేదు, దానికి విరుద్ధంగా మార్చి నెలలోనే మార్చి నెల సేల్సుటాక్సు కట్టాలని పెట్టుకట్టడం జరిగింది, అందుకు వ్యాపారస్థులు ఒప్పుకోడం కట్టడంకూడా జరిగింది, ఏప్రెలు 10కి కట్టవలసినది మార్చి నెలలోనే కట్టడం జరిగింది అదికూడా చట్టానికి విరుద్ధమైన విషయం ఇదికాక 80లక్షలు మొత్తం గుంటూరు జిల్లాలో వసూలు చేయాలని బాపట్ల, తెనాలి, గుంటూరు, చిలకలూరిపేట పట్టణాలలో వత్తిడి చేశారు వ్యాపారస్థులు ఉద్యోగస్థులు చెప్పిన దానిని బట్టి తెలుస్తున్నదేమంటే ఇంతకు పూర్వం బడ్జెటు లెక్కలు వేసుకున్నపుడు 80 లక్షలు ఎక్కువగా వసూలు చేయాలని అనుకోవడం జరిగింది, మామూలు పద్ధతులలో న్యాయంగా వసూలు చేస్తే 80 లక్షలు లోటువచ్చిందని దానిని పూర్తి చేయాలనే ఉద్దేశంతో దానిని వసూలు చేయడానికి పూనుకున్నారని తెలుస్తున్నది, సేల్సుటాక్సు కమిషనరు గుంటూరు పట్న పరిసరాలకు పోవడం, ఉద్యోగ వర్గానికి 80 లక్షలు వసూలు చేయాలని చెప్పడం, ఉద్యోగవర్గం వ్యాపారస్థులమీద పడడం, బాధించడం జరుగుతోంది, అట్లా ఇవ్వడానికి వీలులేదని వ్యాపారస్థులు చెప్పారు, ఒక్కొక్క associationకు రెండు లక్షలు మూడు లక్షలు అని కోటాలు fix up చేసి ఆ association ఒక్కరినో చెప్పండనడం జరుగుతున్నది. The Guntur Iron and Hardware Paint Merchants Association, Guntur, the Guntur Fancy and stationery General Merchants Association, Grain Merchants Association, Commission Agents Association ఇట్లా ఉన్నాయి ఒక్కొక్కరికి మూడు లక్షలు వేసి ఏ ఒక్కరైనా ఇస్తే మరల ఏప్రెలు 3,4 నాటికి refund చేస్తామని, మరల ఇవ్వాలి అని అనుమానం ఉంటే refund vouchers ఇప్పుడే ఇస్తామని చెప్పడం జరిగింది, వ్యాపారస్థులు అనుకూలంగా లేరు, వారిని భయపెట్టడం జరిగింది. పెద్ద వ్యాపారస్థుల సంగతి ఎట్లా ఉన్నా, నూటికి 95 వంతులు 20 వేలు 30 వేలు పెట్టి వ్యాపారం చేసే మధ్య వ్యాపారస్థులే కాబట్టి వారు ఇవ్వాలంటే చాలా కష్టమైన విషయం. ఈ 80 లక్షలు మార్చిలో వసూలుచేసి దొంగ లెక్కలు చూపి మరల ఏప్రెలులో refund లో చూపితే ఎవరు చూడరాని ఆ రీతిగా ప్రభుత్వాన్ని deceive చేయడానికి చూస్తున్నారు, రెవిన్యూ మినిష్టరుగారికికూడా అసోసియేషన్సు టెలిగ్రామ్స ఇవ్వడం జరిగింది చిలకలూరిపేటలో హర్తాల్ కూడా చేశారు. వారు harass చేయడం intermediate చేయడం జరిగింది అక్కడ మండల కాంగ్రెసుకూడా తీర్మానం చేసి పంపడం జరిగింది. అందుచేత దారుణమైన అన్యాయం జరుగుతోంది.

ఉద్యోగస్థుల మీద చర్య తీసుకోవాలి వెంటనే refund చేయించాలి [illegible] విధ call attetion motion యిచ్చాను. ఆరవై రోజుల [illegible] అక్కౌంట్లు కాజేసి వ్యాపారస్థులు మొత్తంగా నష్టపడ్డారు. వెంటనే refund యిచ్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ప్రభుత్వం [illegible] దృష్టికి తెస్తున్నాను. వేజ్ బోర్డు డెసిషన్సున్నాయి [illegible] వేజ్ బోర్డు డెసిషన్ యిచ్చింది. సెంట్రల్ గవర్నమెంట్సు [illegible] లలో ఆమోదించబడి వెంటనే అమలు జరపటానికి [illegible] లో అనేక రాష్ట్రాలలో అమలు జరిగినప్పటికి ఆంధ్రరాష్ట్రంలో [illegible] జరిగింది [illegible] చాలా [illegible] చాల్సిన అవసరం లేదు. వేజ్ బోర్డు [illegible] గుంటూరులో నాలుగు మాసాలు సమ్మె చేసినది [illegible] లో నాలుగు మాసాలు [illegible] విజయనగరం [illegible] పెద్దహం [illegible] సమ్మె జరిగినది [illegible] సమ్మెను నిషేధించారు సమ్మెలను నిషేధించి ప్రొహిబిటరీ ఆర్డర్లు [illegible] ట్రిబ్యునలుకి రిఫర్ చేయడం జరిగింది ప్రభుత్వం [illegible] కార్మికుల సంక్షేమ. Socialistic pattern of society అని చెప్పే [illegible] ప్రభు వేజ్ బోర్డు డెసిషన్సును అమలు జరగకుండా ట్రిబ్యునలుకు [illegible] సుప్రీం కోర్టుకి పంపుతున్నారు [illegible] త్రివేండ్రం ప్రభుత్వం [illegible] ఫెయిలు అయిందని చెప్పడానికి విచారించుచుంది N.G.O. [illegible] call attention motion యిచ్చాము. వారందరు ఒక విషయం అడిగారు వారి ప్రతినిధులను అందలో పెట్టాలని. 1959 నుంచి ఈ రోజువరకు కరువు భత్యాన్ని మూలవేతనంగా రివ్యూచేసి interim relief ప్రకటించాలని చెప్పారు. Hold the price line ధరలను అరికడితే D A యివ్వవలసిన అవసరం లేకుండా fixed salaries సంపాదించేవారికి ప్రజాసామాన్యానికి ఉపయోగకరంగా ఉంటుంది. Black marketను అరికట్టలేదని ఆవేదన వెలిబుచ్చారు Black market విచ్చలవిడిగా సాగుతూ ఉంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నది హైదరాబాదులో బియ్యం లేకుండా విశాఖపట్నం లాంటి చోట్ల బియ్యం లేక, కిలో బియ్యం రెండు రూపాయలకు పెరిగి గుంటూరులో బస్తా బియ్యం 80 రూపాయలు అయితే దానిని తగ్గించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికిలేదు. వారికి కావలసినది landlords యొక్క క్షేమం, షావుకార్ల క్షేమం. గాలిలో యుద్ధం చేయడం నాటకం మాదిరి నడిస్తే ఏమిలాభం? దానివల్ల సమస్య పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయలేదు అని స్పష్టంగా కనిపిస్తున్నది. ఆహార సమస్య చాలా తీవ్రమయినరూపం ధరించింది. Price line

ను hold చేస్తే fixed salaries గలవారు జీవితం వెళ్లబోసుకోడానికి అవకాశం లభిస్తుంది కాబట్టి [illegible]నా ప్రభుత్వం ఆలోచించాలి

శ్రీ జి. రామస్వామి రెడ్డి (పెదకూరపాడు):—అధ్యక్షా, ఈ నాడు చర్చ [illegible] యింతవరకు మాట్లాడిన సభ్యులందరు ఎవరు చెప్పినా కరప్షన్ పోవాలి, రెడ్ టేపిజం పోవాలి, పట్టాలను క్రమంగా సకాలంలో అమలు పరచుకోవాలి అని ప్రతిపక్షంవారు చెప్పినప్పటి ప్రభుత్వపక్షం సభ్యులు చెప్పినప్పటికీ సర్వసామాన్యం అయిపోయింది. ఏదయినప్పటికీ యివన్నీ సక్రమంగా మనం అమలు పరుచుకోవాలంటే కరప్షన్ పోవాలంటే బియ్యంలో రాళ్ళు కలపడం పోవాలంటే అవినీతి పోవాలంటే మన ప్రజానీకం దృక్పథంలో మార్పు రావాలి. ఇచ్చేవాడు లేనప్పుడు పుచ్చుకునేవాడు ఉండడు, పుచ్చుకునేవాడు లేనప్పుడు యిచ్చేవాడు ఉండడు అనే సిద్ధాంతం మీద మన ఆఫీసర్సుగాని ప్రజానీకంకాని ఎవరైనా సరే మన దృక్పథంలో మార్పు తెచ్చుకుని దానికి అనుకూలంగా ప్రవర్తించినప్పుడే దేశం బాగుపడుతుంది, మొత్తం మీద చాలా మార్పురావాలి. స్వరాజ్యం వచ్చిన తరువాత ఏదో భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు శక్తికొలది పని చేస్తున్నప్పటికి అనుకున్నంత ఆశించినంతగా గ్రామాలు అభివృద్ధి కాలేదు. గ్రామాలు అభివృద్ధి కానప్పుడు ఎన్ని ప్రణాళికలు రచించినప్పటికీ అమలు పెట్టినప్పటికీ దేశానికి ఒక అభివృద్ధి లేదనే విషయం ఎప్పుడూ అనుకుంటునే ఉన్నాం, నిజంగా యింతకు ముందు సమిష్టి కుటుంబాలుగా ఉంది గ్రామాలలో నలుగురు జాయింటుగా ఉన్నప్పుడు రైతాంగానికి ఒక విధముగా పుష్టుగా ఉండేది. భూసంస్కరణల తరువాత విభాగం అయినందువల్ల పొలాలు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి, అయ్యపురెడ్డిగారు చెప్పారు. పట్టణాలకు ఆకర్షించబడుతున్నారంటే గ్రామాల అభివృద్ధిగాని అవకాశాలుగాని ఆకర్షణీయముగా లేని కారణంచేతనే కలిగిన కొద్దిమంది పట్టణాలకు ఎగబ్రాకడం జరుగుతున్నది. గ్రామాల పరిస్థితులు బాగుచేయడానికి ప్రయత్నించాలి. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు ఉన్నది. రెమ్యూనరేటివ్ అంటేగాని లైను వేసేదానికి ప్రభుత్వం సిద్ధపడలేదు, రెమ్యూనరేటివ్ అయినా కాకపోయినా దాదాపు అన్ని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ లైను తీసుకుంటే తప్పనిసరిగా ఒకప్పుడు కాకపోయినా ఒకప్పుడైనాసరే ప్రాజెక్టు అయిన తరువాత వాటంతటవే రెమ్యూనరేటివ్‌గా తయారవుతాయి తుంగభద్ర హైలెవలు చానలు క్రింద రైతాంగం భూములు సాగుబడి చేసుకుని ఉపయోగం చేసుకోలేని పరిస్థితులు నిన్నటివరకు ఉంటే ఈ నాడు దేశ ఆర్థిక పరిస్థితుల మూలాన భూమికి వచ్చిన ఒత్తిడికి ఎగబడి

పొలాలుకొని ఉపయోగించడం జరుగుతున్న [illegible] నాకు [illegible] ను అయినా తప్పనిసరిగా remunerative [illegible] [illegible] ఏ మాత్రం ఉందకు ప్రతిగ్రామానికి ఎలక్ట్రిసిటీ [illegible] లో చెబుతున్నాను పెదకూరపాడు నియోజకవర్గంలో [illegible] గ్రామానికి కూడా ఎలక్ట్రిసిటీలేదు అవసరమైతే వచ్చి చూడండి [illegible] అయినప్పటికీ యిక్కడ చెప్పుకోవడమే గాని ప్రభుత్వం [illegible] తీసుకొని [illegible] చేసి ఒక నిర్దుష్టమైన నిర్ణయం తీసుకుందాం అంటే తీసుకోలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందంటే విచారంగా ఉంది. అమరావతినుండి అచ్చంపేట [illegible] గ్రామాలకు ఎలక్ట్రిసిటీ యిస్తే ఉపయోగించుకుంటారు [illegible] మంత్రులకు చెప్పుకుంటూ వస్తున్నప్పటికీ ఆ స్వప్నం [illegible] ఉంటుంది ఆటీవల గుంటూరులో ఏరియల్ స్ప్రేయింగు చేసి మందులు జల్లారు. కేంద్ర ప్రభుత్వ సహాయంవల్లనైతేనేం పట్నడీ యిచ్చి తెగుళ్ళ నివారణ కార్యక్రమం జయప్రదంగా జరుగుతున్నది మెట్టనూగాణి అనే [illegible] లేకుండా సంవత్సరీగా అవసరమైతే శాసనం తీసుకువచ్చి అన్నిపొలాలలో తెగుళ్ళ నివారణకు మందులు జల్లడానికి చర్య తీసుకోవాలి. చర్య తీసుకోవాలంటే మన రాష్ట్రానికి రెండు మూడు విమానాలు కావలసి ఉంటుంది [illegible] ఖరీదు [illegible] లక్షలు [illegible] యిదు లక్షలు [illegible] ఎక్కువ కాదు. 10 లక్షలుగాని 5 లక్షలు గాని ఖర్చుపెట్టి విమానాలు కొంటే [illegible] ఉత్పత్తికి సహాయకారిగా ఉంటుంది అది చాలా అవసరమని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. సంజీవ గారి సమయం నుంచి cattle and crop insurance ఆలోచనలో ఉందని చెప్పి రెండు మూడు సంవత్సరాలైనది. దానిని గురించి ఆలోచనచేసి మరచిపోయారేమో, అది కూడా ఆలోచించాలని చెబుతున్నాను తరువాత ఇండస్ట్రీస్ ఉన్నాయి వాటిని వివిధ జిల్లాలకు తరలింప చేయాలి. ఒకచోట concentrate చేసి హైదరాబాదు సిటీలోనే అన్నీ స్థాపించే బదులు రాష్ట్ర వ్యాప్తంగా స్థాపిస్తే జిల్లాలవారికీ అక్కడ ఉండే వారికి నిరుద్యోగం తొలగడానికి అందుబాటులో ఉంటాయి ప్రతి జిల్లాను దృష్టిలో పెట్టుకుని పంపిణీ జరిగితే బాగుంటుందని సజెస్టు చేస్తున్నాను.

Prohibition utterly failure అని అందరూ ఒప్పుకొంటున్నాము. ఇది పోలీసుశాఖ క్రింద వున్నపుడు కొంతవరకు success అయినదేమో అని నా ఉద్దేశ్యము. ఎక్కువ సిబ్బంది లేని కారణముచేత, సామాన్యమైన ఈ Prohibition Department వారు అసలే కంట్రోలు చేయలేని పరిస్థితులలో వున్నారు

అది పోలీసులను పంపించి పట్టుపట్టేటట్లుగా బందోబస్తు చేయాలని కోరుతున్నాను. మా జిల్లాలలో గత వారమునుండి టొబాకో కార్మికులు కమ్యూనిస్టులు కాంగ్రెసు, సోషలిస్టులు అన్ని పార్టీలవారు కలసి ఐక్య సంఘటనతో వారియొక్క కోర్కెలు సాధించుకొనే దానికి సమ్మె చేస్తున్నారు. అన్ని బ్రాంచీలలో కూడ దాదాపు 10 వేల కార్మికులు వారి కోర్కెలను తీర్చుకొనే దానికి చాలకృషి చేస్తున్నారు. మేనేజిమెంటువారి చర్యలు అంత న్యాయముగా లేవనేది ప్రజానీకములో ప్రతీతిగావుంది. వెంటనే ప్రభుత్వము చర్యతీసుకొని త్రైపాక్షిక సమావేశము ఏర్పాటు చేసి వెంటనే సత్వర పరిష్కారానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను. గుంటూరు జిల్లాలో పొగాకు సమస్య తీవ్రమైన సమస్య అని అందరికీ తెలుసు రష్యన్ వారు అవనివ్వండి, ఇంటరునేషనల్ స్టేటు డిపార్టుమెంటువారు అవనివ్వండి ఎవరు వచ్చి నప్పటికి అక్కడున్న చిన్నకారు రైతులు మధ్యతరగతి రైతులు వారిశక్తికి మించి స్థాయిలో అందరికీ సమానముగా అడ్వాన్సు ఇచ్చి వుంటే పోటీపడి గ్రామాలకు వెళ్ళి రైతులకు సరసమైన ధరలకు ఇచ్చేదానికి అవకాశము వుంటుంది. ఇలా కాకుండా నవభారత్ అంటుండి. న రొంటి 1,2 కంపెనీలకు గుత్తాధికారముగా కోటాను కోట్ల టన్నులు ఇవ్వటమువల్ల విఘాతము గావుంది సరియైన పంపిణీలో ఎవరైతే లిస్టులో వుంటారో 5,6 సంవత్సరాల అనుభవము తీసుకొని, వారి శక్తి కొలది వారికి కూడ అడ్వాన్సు ఇవ్వవలసినదిగా, కేంద్రప్రభుత్వము ద్వారా సంప్రదించి ఈ పరిస్థితులు చెసి రైతాంగానికి న్యాయము కలుగ చేయాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను

శ్రీ యమ్. రామగోపాలరెడ్డి:—అధ్యక్షా, I do not want to inflict a serious speech on the Finance Minister: neither is it necessary nor is there such an occasion. ఒక నెల రోజులనుంచి మనమంతా ఉన్నాముగా అన్ని విషయాల చర్చించాము. చాల సరియైన సమాధానాలు యిచ్చారు. మంత్రిగారు అందరికి సంతృప్తి కరముగానే అపొజిషన్‌లో వున్న వారికి సంతృప్తి కరముగా సమాధానాలు యిచ్చే ప్రయత్నము చేశారు కాని ఒక విషయము చెప్పలేదు. ఆ విషయాన్ని ప్రస్తావించదలచుకొన్నాను అది ఏమంటే షుగర్ ఫ్యాక్టరీస్ కొంత సెస్సు ఇస్తాము అని వారు నిర్ణయించారు 1959-60 లో దానికి గవర్నమెంటు ఆఫ్ ఇండియా మరి ఎంత ఇవ్వదలచుకొన్నారో అంత కంటె ఎక్కువ ఇవ్వమని వ్రాశారు అది వివాధములో పడిపోయినది. అందుచేత ఈ ఫ్యాక్టరీలు ఎంత ఇవ్వదలచుకొన్నారో అంతనే మొదలు ఇప్పించాలని కోరు

తున్నాను. మంత్రిగారు పని చేసే పద్ధతి సాధారణముగా ఎ[illegible] మునుపు ఇచ్చి నదో ఏమో. హనుమంతుడు అయినా ఏ[illegible] ఇచ్చి అని చెప్పి ఒక విషయము వారి దృష్టికి తీసుకొని వస్తాను. ఢిల్లీ అహమ్మద్‌కి [illegible] ఇంకా ఇట్లాగే షుగర్ ఫ్యాక్టరీలు బోనసు ఇవ్వమని ఆర్డరు చేసినా ఇవ్వలేదు. ఇప్పుడు మంత్రిగారు ఇక్కడనుంచి పిలిచి షుగర్ రేటు stop చేయండి అని వ్రాశారు. ఆ విధముగా ఒత్తిడిచేసి ఏదయినా న్యాయముగా ధర్మముగా [illegible] రావాలో ఆ విధముగా ఇప్పించారు. అందుచేత ఆ method ఇప్పుడు adopt చేస్తారని అడుగుతున్నాను. [illegible] దేశ విభజన జరిగింది కాని మన దేశములో 20వ శతాబ్దములో అయినా కాని 17వ శతాబ్దానికి చెందిన వారు కొందరు వున్నారని చెప్పుతున్నాను వారి విచారణలు ఎంత దూరము పోతోంది అంటే ఆయితే మందిరము లేకుంటే మసీదు, లేకుంటే గిర్జా లేకుంటే గోరీలు లేకుంటే శ్మశానము లేకుంటే అంతకు ఎక్కువ అయితే grave yard ఈ విషయాలు తప్ప అర్థ్యాలా, వారికి [illegible] విషయము అర్థము కాదు. దానికి నిదర్శనము మా అంజుమన్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌కు సంబంధించిన ఉవాసీగారి ఉపన్యాసము. తాటికాయల అక్షరాలతో ఈ paperలో చూడండి.

"آندھرا اسمبلی میں مسلم اقلیت کے مسایل کی گونج"
وقف بورڈ کی کارکردگی پر تنقید - قبرستانوں کی بےحرمتی
اور قبروں کے انہدام کی شکایت -

మేము మందిరము కూల్చాడినది గూర్చి అవసరములేదా అర్థ్యాలా అని అడుగుతున్నాను. ఏమి అన్నారు ఖబర్‌స్థాన్‌లన్నీ త్రవ్వేస్తున్నారు. అది భారతదేశములో కాదు ఇది జరిగేది ఎక్కడో రష్యాలో స్టాలిన్‌ని తీసివేస్తే, అది తీసుకొనివచ్చి ఈ దేశములో చెబుతూవుంటే ఏమైన అర్థము వుందా అని అడుగుతున్నాను. అయితే ఆయన ఏకైక ప్రతినిధా ముస్లిములకు అని అడుగుతున్నాను. అయితే పాకిస్తాను లోపల ఎటువంటి పరిస్థితివుంది ఇంతకన్న మంచి పరిస్థితివుందా, అని అడుగుతున్నాను అయితే వీరు అక్కడకు ఒక సారి ఎందుకు దయచేయరు అని అడుగుతున్నాను Home Ministerగారిని ప్రత్యేకముగా అడుగుతున్నాను. వారికి pass port ఇచ్చి పాకిస్తానుకు త్రోలేసి అక్కడ హిందువులను ఏవిధముగా చూస్తున్నారో అంతకన్న మేము మంచిగా చూడటములేదని కనుక వారు ఋజువుచేస్తే మొత్తము కాబినెట్‌తో సహా 301 మంది resign చేస్తాము అని చెబుతున్నాను ఏదో అర్థము లేని మాటలు తీసు

కొని పెచ్చి పెద్ద ఉర్దూమాటలు మాట్లాడుతూవుంటే ఏమయినా - ఏయిము వుందా? దేశము సంగతులు మరిచిపోయి వారు ఏ దేశములో వున్నారు ఏ constitution లో వున్నారు. ఏ సెక్యులర్ దేశములో వున్నారు అనేది అర్ధం చేసుకోక ఏదో ఇష్టము వచ్చినట్లు అసెంబ్లీలో మాట్లాడుతూవుంటే బాగావుండదు. జనసంఘము బలపడింది. 1,2 స్టేట్సులో జనసంఘము గవర్నమెంటుపెస్తుందని అంటున్నారు. విజయవాడవంటి పట్టణములో రాజకీయ చైతన్యం గల పట్టణములో చీమ చిటుకుమంటే ప్రోగు అయ్యేపట్టణములో అక్కడ జనసంఘ్ ప్రారంభమైనది అంటే ఆ జనసంఘము అభివృద్ధికి వచ్చి దాని చేతుల్లోకి గవర్నమెంటు పోతే ఉవాసిగారు వారిమాటలు, వారిసంగతి ఏమి అవుతుందిఅని అడుగుతున్నాను. ఆవిధముగా మీరు కావాలని అంటున్నారా అని అడుగుతున్నాను. ఈదేశములో జనసంఘం బలపడడానికి ఏకైక కారణము అంజుమన్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ లేకుంటే ముస్లిమ్ లీగ్ ఇటువంటి సంస్థలు. ఈ సంస్థలను ఎంత చప్పున బంద్ చేస్తే ఆ ముస్లిములకు బాగా అవుతుంది అని మనవి చేస్తున్నాను. లేకపోతే ఏదో పెద్ద ప్రళయం రాబోతోంది. ఈ విషయములో ప్రభుత్వము విచారణ చేస్తున్నారు. ఈ ముస్లిములు ఇది వరకుకూడ వారు మాట్లాడిన ధోరణి మరుపలేదని అడుగుతున్నాను. 1947–48 మధ్యన ఏ విధముగా రజాకారల ఉపన్యాసములు అయినవో ఆ విధమైన ఉపన్యాసాలు అసెంబ్లీలో జరిగితే భావ్యమా అని అడుగుతున్నాను. ఎవరికీ నెత్తురు ఉడకదా అని అడుగుతున్నాను. అవతల వున్నవారు, నూటికి 90 మంది హిందువులు వున్నారు, తెలిసికూడ ఈ ప్రక్క ఈ విధముగా నీరు లేక కర్బలామైదాన్‌లో హామామ్ హుస్సేన్ బాధపడ్డారు. ఉవాసీగారు హైదరాబాదులో నీరులేక బాధపడుతున్నారా అని అడుగుతున్నాను. కాంగ్రెసు బెంచీలలో ఎవ్వరికీవారి ఉపన్యాసము అర్థము కాలేదా అని అడుగుతున్నాను. వారు పెద్ద ఉపన్యాసకులు అని, ఇంకొకరు ఉపన్యాసకులు అని ఎవరో ఇద్దరికి పోట్లాట పెట్టి మాట్లాడుతూవుంటే మేమందరం మాట్లాడడానికి మాకు శక్తిలేదా అంటున్నాను. వారు ఏమి మాట్లాడారు మొన్న ఒకసారి మాట్లాడుతూ ఈ ఆంధ్రులను హైదరాబాదుకు ఎవరురమ్మన్నారు అంటున్నారు రజాకార్లలో వున్నపుడుకూడ ఇదేమాట మాట్లాడారు. భారతదేశమువారు ఈ హైదరాబాదు ఎందుకువస్తారు అని. ఈ విధముగా మాట్లాడుతూ వుంటే స్పీకరు గారికి ఉర్దూ అర్థము కాదు. ఇక్కడ వారికి ఉర్దూఅర్థముకాదు. ఏదో మంచిగా జోలపాట పాడినట్లుగా అన్పిస్తుంది అని అందరూ వింటూ పోతున్నారు. ఇది చాల ప్రమాదకరమైన విషయము. దీనికి తగిన శాస్తి, తగినబుద్ధి తొందరగా ఇక్కడ హిందువులు

చెబుతారని చెబుతున్నాను అందువల్ల [illegible] వారితోవున్న అమాయకులైన వారి [illegible] లేకుండా serious repercussionsకి [illegible] కావలసి వుంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— అధ్యక్షా, [illegible] చెప్పదలచుకొన్నాను. నిన్న [illegible] మార్గాన్ని [illegible] పతి పక్ష సభ్యులయొక్క హక్కు సంపాదించిన [illegible] సంపాదించాలని చెబుతున్నాను [illegible] అప్పులు పుచ్చుకొన్నారు ఆ అప్పులు చెల్లించ [illegible] నట్లయితే, ఆ అప్పులు ఇండస్ట్రీస్ కోసరం పుచ్చుకొన్నారు. గవర్నమెంటు దావా వేసినట్లయితే అప్పు పుచ్చుకొని mortgage deed వ్రాసి, personal guarantee వ్రాసి, తరువాత గవర్నమెంటు దావా వేసుకోవలసి వస్తే. ఆ దావాలో [illegible] మమ్ములను ఆ గ్యారంటీ బంధించదు అన్నవారు కొంతమంది వున్నట్లయితే, అటువంటివారు మంత్రి వర్గములో వున్నట్లయితే వారు వెంటనే [illegible]. ఇప్పుడు ఏవిధముగా అయితే అప్పులు పుచ్చుకొన్న మంత్రిగారిమీద [illegible] వచ్చినట్లయితే 2 నెలలలో ఆ అప్పులన్నీ [illegible] చేశారో అదే విధముగా ఇప్పుడు లక్షల రూపాయలు అప్పు పుచ్చుకొని లక్ష 50 వేలకు దావా వేస్తే నేను యిచ్చిన personal guarantee నన్ను bind చేయదు అని వాదించే వారు వున్నట్లయితే వారికి వున్న మార్గం, సన్మార్గము [illegible] చేసిన మోస్తరుగా. నిన్న Housing Board విషయములో [illegible] మంత్రిగారు చేసిన మోస్తరుగా ఆ మంత్రిగారుకూడ అప్పు వెంటనే తీర్చివేసినట్లయితే ఏదో arrangement మంత్రులకుచాల resources వుంటాయి కాబట్టి తప్పకుండా ఆ అప్పు తీర్చివేయవలసినది అని, మరల మనము జులై సెషనుకు వచ్చేటప్పటికి ఈ సత్సంప్రదాయము అవలంభించి ఈ మంత్రిగారు అప్పుతీర్చారు అనేది చేయించవలసినదని ముఖ్యముగా ప్రార్థిస్తున్నాను. ఇప్పుడు 335 కోట్ల రూపాయిల బిల్లు ఇక్కడ పెట్టాము 165 కోట్లు బడ్జెటాయెను ముఖ్యముగా [illegible] ఏవిధముగా ఖర్చు పెట్టాలన్నది చాల wasteful expenditure లేకుండా మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసినదని చెబుతున్నాను. ఫైనాన్సు డిపార్టుమెంట్ యొక్క హోల్డ్ బాగా తగ్గిపోతున్నదని వారి గుర్తుకు నేను తెస్తున్నాను. అది ఫైనాన్సు సెక్రటరీ ఒప్పుకొంటున్నారుకూడ. "నిజమే, ఇదంతా కట్టలం కష్టంగా

ఉంది; మీకు సంగతులు తెలియవా?" అని అంటున్నారు. ఈ స్పెండింగ్ డిపార్ట్‌మెంట్స్ యొక్క ప్రెషర్స్ గట్టిగా ఆపటానికి ఫైనాన్స్ మినిస్టర్ గారు యత్నం చేయకపోతే, ఎక్సెస్ ఎక్స్‌పెండీచర్స్, ఎస్టిమేట్స్ లేకుండా ఖర్చులు, శాంక్షన్ లేకుండా ఖర్చులు అసలు బడ్జెట్ ప్రొవిజన్‌లో లేకుండా ఉన్న ఖర్చులు, చెప్పకుండా అయిపోతాయి. గ్యారంటీలు వీరికి, వారికి, ఇస్తున్నాము. క్రిందటి సంవత్సరం ఒక పెద్ద కంపెనీకి కోటి 50 లక్షల రూపాయలు కొన్ని కండిషన్స్‌తో గ్యారంటీ ఇచ్చారు. కాని వారు ఆ కండిషన్స్ నేటివరకుకూడ ఫుల్‌ఫిల్ చేయలేకపోతున్నారు. ఒక కోటి 50 లక్షల రూపాయలు గ్యారంటీ ఇచ్చినప్పటికీ వారు కేపిటల్ రెయిజ్ చేసుకోలేకపోతున్నారని నేను మనవి చేస్తున్నాను. కాని, గ్యారంటీస్ ఇవ్వటానికి కొన్ని ప్రిన్సిపుల్స్ ఎడ్‌హాక్‌గా ప్రతి కేస్‌లోను ఒక్కొక్కటి మేము ఆరంభిస్తాము—ఒక్కొక్క దానిలో ఈచ్ కేస్ అన్ ఇట్స్ ఒన్ మెరిట్ అని చెప్పకుండా—(ఈచ్ కేస్ అన్ ఇట్స్ ఓన్ మెరిట్ ఆలోచించవచ్చును గాని) కొన్ని జనరల్ ప్రిన్సిపుల్స్—ఎటువంటి కంపెనీలకు ఎటువంటి సమయంలో మేము గ్యారంటీ ఇస్తాము—అనే విషయంలో కొన్ని ప్రిన్సిపుల్స్—లే డవున్ చేయాలని నేను మనవి చేస్తున్నాను. గవర్నమెంట్‌లో కొంతమంది స్టాట్యుటరీ అధారిటీస్ ఉన్నారు. ఉదాహరణకు కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ స్టాట్యుటరీ అధారిటీ. హౌసింగ్ బోర్డ్ స్టాట్యుటరీ అధారిటీ. స్టాట్యుటరీ అధారిటీ అయినపుడు—రెగ్యులర్ కోర్సులో మంత్రులదగ్గరకు కాగితాలు ఏదో సెక్షన్ క్రింద వస్తేతప్ప—వారికి సెన్సర్ చేయుటానికి ప్రయత్నం చేయకూడదని మనవి చేస్తున్నాను. సెన్సర్ అన్నది చాలా స్ట్రాంగ్ వర్డ్ అంటారు. నేను హౌసింగ్ బోర్డు మినిస్టర్‌ను అనుకోండి. నేను హౌసింగ్ బోర్డు కమిటీకి ఎంతో కొంత నాన్ అఫిషియల్స్‌ను కూడ వేశాను. నేను వేసిన మెంబర్స్ కదా అని వారిని నా ఇంటి దగ్గరకు పిలిచి మీరు ఇటువంటి వారికి ఎలాట్‌మెంట్స్ చేయండి అని చెప్పటం తప్పు అంటారా? కాదా? రాజరాజనరేంద్రుడు సారంగధరుడు కోసం చిత్రాంగిని తీసుకవచ్చి, తాను మాట్లాడిన మోస్తరుగా ఉంటుంది అలాచేస్తే. ఆ పనులు చేయకూడదు. కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ ఉన్నారు. ఆయన స్టేట్యుటరీ అధారిటీ, ఎవరో డైరక్టర్స్ నామినేషన్‌కు గవర్నమెంట్ పవర్ తీసుకొని, ఆ పవరు రిజిస్ట్రార్‌కు ఇచ్చారు. రిజిస్ట్రార్‌కు ఇచ్చినపుడు— రిజిస్ట్రార్ మనస్సులోకి మనం అనుకొన్నటువంటి మా బంధువుల పేర్లు వెళ్లేవిధంగా ఏర్పాట్లు చేయకూడదు. ఇవన్నీ వదలిపెట్టాలి. మరొక విషయం ఉంది. మనం చాలా గ్రాంట్స్ ఇస్తున్నాము. ఈ గ్రాంట్స్ సకాలంలో రిలీజ్ కావటంలేదు. ఇందులో ఫైనాన్స్

డిపార్ట్ మెంట్ కొంతవరకు ఫోర్ సీన్ చేయగలిగిన గ్రాంటుల మొత్తాలు మార్చి నెలలోనే సిద్ధంగా ఉండి, ఏప్రియల్ నెల వచ్చేటప్పటికి ఎలాట్ మెంట్ జనరల్ సమ్స్ ఇచ్చి, గ్రాంట్స్ మీరు రిలీజ్ చేయ పోతే, స్కాలర్ షిప్స్ అందుటనేమి, హరిజనులకు గ్రాంట్స్ టీచర్స్ జీతాలు ఇయ్యటేనమి రావటానికి కొదమ నెలలు కూడ అవుతున్నది. నిన్న ఒక ఉదాహరణ తీసుకువచ్చాను ఆరు 12 నెలలు కూడ ఆలస్యం అవుతున్నది. ఇందులో పెద్ద ప్రొసీజరల్ డిఫికల్టి ఏమి లేదు; పట్టి బద్ధకం తప్ప. ఇవాళ బడ్జెట్ పాస్ అవుతుందగానే బిల్ట్ అవగానే ఇవ్వవలసిన ఆర్డర్స్ అన్నికూడ మీరు ఇవ్వవలసినది: లేకపోతే సప్లయర్స్, స్టాఫ్ కూడ చాలా బాధలు పడుతున్నారని నేను మనవిచేస్తున్నాను. ఫైనాన్స్ కార్పొరేషన్ వారు ఇచ్చిన లోన్స్ విషయమై ఇదివరలో యీ ప్రశ్న వచ్చినప్పుడు నేను ఒక ప్రశ్న మంత్రిగారిని అడిగాను. ఆ లోనీస్ యొక్క పేర్లు ఇవ్వమని అడిగాము. ఆ రోజు బహుశా యీ మంత్రిగారే అనుకొంటాను—పేర్లు ఇవ్వవచ్చునో, లేదో—అన్నారు. ఇందులో ఏమి రహస్యము ఉన్నది అది ప్రయివేట్ బ్యాంక్ కాదు. ఇది గవర్నమెంట్ స్టార్ట్ చేసినటువంటి ఫైనాన్స్ కార్పొరేషన్. తప్పకుండా ఎవరైతే లోన్స్ పుచ్చుకొన్నారో, వారి పేర్లు ఇవ్వ పోయి నట్లయితే—సినిమా, మొన్న, హౌసింగ్ బోర్డు విషయమైగాని, పిగిలిన విషయమైగాని వచ్చిన సందేహాలు ఎన్ని ఉంటాయో, అన్ని సందేహాలు ఇప్పుడుకూడ కలగటానికి అవకాశం ఏర్పడుతుంది. నిన్న మీరు ఆరంభించిన సత్‌సాంప్రదాయాల నుండి మళ్లీ వెనక్కు వెళ్లటం కాకుండా, యీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు ఎవరెవరికి లోన్స్ ఇచ్చారో వారి పేర్లు ఇవ్వవలసినది అంతేగాని, యీ ఇండస్ట్రీసి ఇంత ఇచ్చారు; యీ ఇండస్ట్రీకి ఇంత ఇచ్చారు అని చెబితే సరిపోదు. మామూలుగా సూర్యరశ్మి తగిలితే ఆరోగ్యం ఎలా అభివృద్ధి అవుతుందో, అదేవిధంగా ప్రజా రాజ్యం అభివృద్ధి కావాలంటే, రహస్య వ్యవహారాలన్నీ తగ్గించాలి దేశంయొక్క సెక్యూరిటీ తప్ప మిగిలినవాటిలో రహస్యం ఎందుకు ఉండాలి అని నేను మనవిచేస్తున్నాను అందువల్ల మీరు ఎవరెవరికి లోన్స్ ఇస్తున్నారో, గవర్నమెంట్ ధనం ఎవరెవరు వాడుతున్నారో, ఆ సమాచారం తెలిపి, నిన్న సత్‌సాంప్రదాయం ఏదైతే ఆరంభించారో, అది ఇక్కడ కూడ చూపించాలి. మన ప్రభుత్వానికి కొంత మంచి పేరు వచ్చే మోస్తరుగా, మన ఫైనాన్సెస్ వేస్ట్ కాకుండా ఉండే మోస్తరుగా, మన ఇంజనీర్లు అందరూ, మన స్పెండింగ్ డిపార్ట్‌మెంట్స్ అన్ని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ యొక్క అదుపులో ఉండే మోస్తరుగా మంత్రిగారు యత్నం చేయాలని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:— అధ్యక్షా, అతి ముఖ్యమైన విషయాలు, ఇంత వరకు ఈ హౌస్ దృష్టికి రాకుండా మిస్ అయిన విషయాలు నేను చెబుతాను. కోయక్సియల్ కేబుల్ సిస్టమ్ వల్ల మనకు చాలా ప్రయోజనం ఉంటుందని, దానిని కేంద్రంవారు నెగ్‌లెక్ట్ చేస్తున్నారని నేను చెప్పాను. అదే ఆ మంత్రిగారి [illegible]గా హౌసులోనికి వచ్చినట్లు లేదు. టెలివిజన్ విషయం ఉంది. దానినిగురించి మనం గట్టిగా ప్రయత్నం చేయవలసి ఉంది. లేకపోతే మనం చాలా నష్టపడతాము. అది ఇండియాలోని చాలా ప్రధానమైన పట్టణాలతో కలుపుతున్నారు. అందువల్ల చెన్నారెడ్డిగారు ఆ విషయంలో కరస్పాండెన్స్ జరిపి, అందుకు కృషిచేస్తారని నమ్ముతున్నాను. పోస్టల్ అథారటీస్‌తో కరస్పాండెన్స్ చేసినట్లయితే మనకు తెలుస్తుంది. వారిని పిలిపించుకొని మాట్లాడండి. హైదరాబాద్‌లో ఒక ప్రధానమైన పోలీసు అధికారి ఉన్నారు. ఆయన తాగి తందనాలు ఆడి ప్రజలను రక్షించటానికి కాకుండా, ప్రజలను భక్షించటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆయన పైన చర్య తీసుకోవాలని ప్రభుత్వం తలపెట్టింది. పైదాకా కాగితాలు వచ్చినవి. ఒక స్టేజిలో ఆగిపోయినవి. ఆయనచాలా ప్రధానమైన పోలీసు ఉన్నతాధికారి. ఒక అసిస్టెంట్ కమీషనర్‌ను ఆ కంట్రోలు రూమ్‌లో కొట్టారనికూడ తెలుస్తున్నది. అది కూడ మీరు దృష్టిలో పెట్టుకోండి. 1964 వ సంవత్సరంలో వరదలవల్ల వెస్ట్ గోదావరిజిల్లాకు తీవ్రమైన అపకారం జరిగింది. లక్షన్నర ఎకరాలలో పంట దెబ్బతిన్నది. ఇప్పటికి ఆరు నెలలు అయినా, రెమిషన్ సంగతి మాట్లాడలేదు. రెమిషన్ ఇస్తామని చెబుతున్నారు. కాని, దగ్గరదగ్గర 90 పర్సెంట్ పన్ను గోల్లాడకొట్టి వసూలు చేస్తున్నారు. కాబట్టి రెమిషన్ విషయం వెంటనే తేల్చవలసివుంది. రెమిషనా—నీవెక్కడ ఉన్నావు అని ప్రజలు కలవరిస్తున్నారు. వెనక ఒక సామెతలో చెప్పినట్లు—రెమిషనా ఎక్కడ ఉన్నావు అంటే—నేను చెన్నారెడ్డిగారి ఇంటిలో లేను; రామచంద్రారెడ్డిగారి ఇంటిలో లేను; కలెక్టర్ గారి ఇంటిలో లేను; తహశీల్‌దార్‌గారి ఇంట్లో వున్నాను అని చెప్పిందట. ఈ స్టేజెస్ అన్నీ ఎప్పుడవుతుందో అర్థం కావటం లేదు. కనీసం క్రిందనుండి పైకి, మీ డిపార్ట్‌మెంట్‌కు వచ్చినపుడు మీరు సానుభూతితో గ్రహించి, ఆస్పెషల్ రెమిషన్ రికమెండ్ చేసి సహాయం చేయమని చెబుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, ఈ సంవత్సరం బడ్జెట్ పైన దాదాపు నెల రోజులనుండి చర్చ జరుగుతున్నది. నిన్న సప్లిమెంటరీ బడ్జెట్ కూడ అంగీకరించబడింది. ఇప్పుడు 335 కోట్ల 28 లక్షల 25 వేల 100 రూ. కు సంబంధించిన

ఎప్రోప్రియేషన్ బిల్లు వచ్చింది. బడ్జెట్ చర్చ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులేకా కుండా ప్రభుత్వ పక్షానికి చెందిన సభ్యులుకూడా కొన్ని సూచనలు చేసినారు. ప్రభుత్వం యీ దశలోనైనా ఆ విమర్శలను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను. హౌసింగ్ నోటిఫికేషన్ క్రింద అవకతవకలుగా కేటాయించిన ఇండ్లను తాను సరిచేస్తానని ముఖ్య మంత్రిగారు ప్రకటించినందుకు నా సంతోషాన్ని తెలుపుచున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఎడల కేంద్రప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తున్నది. పది సంవత్స రాలనుండి ప్రతిపక్షం విమర్శిస్తూనే ఉన్నది. ఆ విమర్శలను దృష్టిలో ఉంచు కొనిగాని, లేక, మరే కారణంవల్లగాని, మన ముఖ్యమంత్రిగారు ఇటీవల భారత ప్రధానమంత్రి ఇక్కడకు వచ్చినప్పుడు చాలా నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా జంకూగొంకూ లేకుండా రాష్ట్రానికి రాష్ట్రప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలను చాలా చక్కగా పోజ్ చేసినందుకు నేను వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఆ విధంగా విమర్శించి, భారతప్రధానమంత్రి దృష్టికి తేవటమే కాదు; అవసరమైతే అయినాసరే—పదేపదే ఢిల్లీ వెళ్లి, కేంద్రప్రభుత్వంతో అంగీకరింపజేసి, మన రాష్ట్రా నికి రావలసిన వాటా వచ్చేందుకు వారు, వారి ప్రభుత్వము కృషిచేయాలని నేను కోరుతున్నాను. ద్వితీయ తృతీయ ప్రణాళికలలో కేంద్రప్రభుత్వం మన రాష్ట్రా నికి రావలసిన వాటా ఇవ్వలేదు. ఎందుకు ఇవ్వలేదో కనుక్కొని, ఆ వాటాకూడ ఇప్పుడు రాబట్టటానికి మన ప్రభుత్వం ప్రధానంగా కృషిచేయాలని నేను మనవి చేస్తున్నాను. కృష్ణ, గోదావరి, తుంగభద్రలాంటి నదులు మన ఆంధ్రరాష్ట్రం నుండి ప్రవహిస్తున్నవి. వాటిపైన మనం ఎన్నో ప్రాజెక్టులు కట్టుకొనే అవకాశాలు వున్నవి. నెహ్రూగారు ప్రారంభోత్సవం చేసిన నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం తీసుకొని, దానిని జాతీయ ప్రాజెక్టుగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే కోరినప్పటికీ, టి. టి. కృష్ణమాచారిగారు అక్కడ కేంద్రంలో కూర్చుని, కాదని యీ విధంగా నిరాకరించటం చాలా విచారకరము.

అధ్యక్షా, ఈ బడ్జెటుపైన దాదాపు నెల రోజులనుంచి చర్చలు జరుగు తున్నాయి. నిన్న supplementary budget ఆమోదించబడింది. ఈరోజు Appropriation Bill రు 335, 25, 225, 100 కు సంబంధించినది. ఈ బడ్జెటు చర్చలలో ప్రతిపక్షాలవారే కాకుండా ప్రభుత్వపక్షానికి సంబంధించిన వారుకూడా కొన్ని సూచనలు కొన్ని విమర్శలు చేశారు. ఆ సూచ నలను, విమర్శలు దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని మనవి

చేస్తున్నాను. చీఫ్ మినిష్టరుగారు చాలా సంతోషదాయకమైన విషయం తెలియజేశారు. Housing Board అవలంభించినటువంటి అవకతవక విధానాలు — నోటిఫికేషన్ లేకుండా ఇళ్లు allot చేసినటువంటి ఇండ్లను మేము surrender చేస్తున్నాము అని చెప్పినందుకు సంతోషించవలసి ఉంది. ఆంధ్ర రాష్ట్రం ఎడ కేంద్ర ప్రభుత్వం సవితితల్లి ప్రేమ చూపిస్తున్నదని, గత 10 సంవత్సరములుగా ప్రతిసారి విమర్శలు జరుగుతున్నాయి. ఆ విమర్శలు దృష్టిలో పెట్టుకొని గాని లేక ఏ ఇతర కారణంవల్లగాని ముఖ్యమంత్రిగారు మొన్న భారత ప్రధాని ఇక్కడకు వచ్చినప్పుడు చాల స్పష్టంగా జంకూగొంకూ లేకుండా రాష్ట్రప్రజలను రాష్ట్రాన్ని ఎదుర్కొనే సమస్యలను pose చేసినందుకు వారికి ఈ సందర్భంలో ధన్యవాదాలు అర్పిస్తున్నాను. వారు ఆ విధంగా భారత ప్రధానమంత్రి దృష్టికి తేవడమే కాకుండా వారు పదే పదే ఢిల్లీకివెళ్లి కేంద్రప్రభుత్వంవారిని అంగీకరింపజేసి మన రాష్ట్రానికి రావలసిన వాటా రావడానికి వారు ప్రత్యేక కృషిచేయాలని కోరుతున్నాను. ద్వితీయ తృతీయ పంచవర్ష ప్రణాళికలలో కేంద్రం మన రాష్ట్రానికి రావలసిన వాటా ఇవ్వలేదు. ఎందుకు ఇవ్వలేదో దానిని రాబట్టడానికి కృషి చెయ్యాలని మనవిచేస్తున్నాను. కృష్ణ, గోదావరి, తుంగభద్రలాంటి నదులు మన రాష్ట్రంలో ప్రవహిస్తున్నాయి. వాటిమీద project లు కట్టుకొనే అవకాశాలున్నాయి. పండిట్ నెహ్రూగారు ఆనాడు నాగార్జునసాగర్ ప్రాజక్టుకు ప్రారంభోత్సవం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజక్టును కేంద్రప్రభుత్వం తీసుకోవాలని ఎన్నిసార్లు కోరినా ఎప్పటికి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు కేంద్రంలో కూర్చుండి నిరాకరించడం చాలా విచారకరమైన విషయం. ఇతర రాష్ట్రాలలో భాక్రానంగల్, హీరాకుడ్ ప్రాజక్టులలాంటివి కేంద్రప్రభుత్వం తమ బాధ్యతగా నిర్మిస్తున్నప్పుడు నాగార్జునసాగర్‌లాంటి project ను ఈనాటివరకు కేంద్ర చేపట్టనందున మన ప్రభుత్వ తమయొక్క పట్టుదలను చూపి ఈ ప్రాజక్టును సాధ్యమైన త్వరలో కేంద్ర ప్రభుత్వం తీసుకొనేటట్టు చర్యతీసుకోవాలని కోరుతున్నాను. నాగార్జునసాగర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న డబ్బుపైన 1966 వరకు మిత్తి తీసుకోవద్దు అని Chief Minister గారు కేంద్ర ప్రభుత్వానికి తెలిపినప్పుడు మేము దానిని Consider చేయమని చెప్పడం చాల విచారకరం. ఈనాడు గోదావరిపై రైలు వంతెనను, రోడ్ వంతెనగా కూడా మార్చవలసినదిగా, రాష్ట్రప్రభుత్వం కోటి రూపాయలు ఇస్తామన్నప్పటికిని కేంద్రప్రభుత్వం శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆర్థికమంత్రిగా ఉండేంతవరకు ఈ రోడ్ వంతెనను నేను తీసుకోను అని చెప్పడం

చాల విచారకరం. శ్రీ టి. టి. కృష్ణమాచారి [illegible] పోరాటం రోజుల్లో ఆయన ఎక్కడ ఉన్నారు. Justice party లో ఆనాటి ప్రభుత్వానికి తొత్తుగా ఉన్నటువంటివాడు ఈనాడు కేంద్రంలో [illegible] ఉండి ఆంధ్ర రాష్ట్రానికి ఈ విధంగా అన్యాయం చేయడం [illegible]. అందుకని ప్రభుత్వం చాల తీవ్రమైన [illegible] చేసి మనకోర్కెలను [illegible] తొలగించాలని డిమాండు పెట్టడం మీ [illegible] కర్తవ్యమని [illegible]. అదే విధంగా పోచంపాడు ప్రాజెక్టు విషయం. ఆనాడు [illegible] రెడ్డిగారు ఆనాడు రీజినల్ కమిటీ [illegible] Presiding Member గా ఉండి Planning Commission దగ్గరకు వెళ్లి [illegible] ప్రణాళికలో చేర్చవలసినదని, తృతీయ ప్రణాళికలో [illegible] పూర్వకంగా arguments అక్కడ [illegible]. [illegible] 4వ [illegible] ప్రణాళిక రాబోతున్నది. కాబట్టి ఆర్థిక మంత్రిగారు శ్రద్ధవహించి ఈ ప్రణాళిక [illegible] లోపల దీనిని పూర్తిచేసేందుకు తగుచర్య తీసుకోవాలని కోరుతున్నాను.

Electricity విషయంలో మనం చాలా వెనుకబడి ఉన్నాము. Rural electrification కు ఈ బడ్జెటులో రు. 50 లక్షలు కేటాయించారు. Average గా ఒక లక్ష ఒక గ్రామానికి ఇస్తే 50 గ్రామాలకన్న ఇవ్వలేము. ఇంత ఎక్కువ మొత్తం కేటాయించినందుకు విచారాన్ని తెలుపుతున్నాను ఇతర [illegible] adjust చేసి విద్యుచ్ఛక్తికి ఎక్కువ డబ్బు కేటాయించాలని మనవి చేస్తున్నాను.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుమీద రాబోయే సంవత్సరం 550 వేల ఎకరాలకు నీరు ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినది. కాని ఈనాడు అక్కడ ఉన్న లారీలు చాల పడిపోవడంవల్ల రాయి, ఇసుక, సిమెంటు సరిగా చేయివేయజాలక పోవడం వల్ల పనులు గత 3 వారాలనుంచి కుంటుపడిపోయాయి. అక్కడ ఉన్న కార్మిక ప్రజానీకం వెళ్లిపోతున్నారు వారికి చౌక డిపోలు లేవు. అందువలన నిర్మాణం పనులు ఆగిపోయే ప్రమాదం ఏర్పడుతున్నది. 2, 3, మాసాలలో వర్షాకాలం రాబోతున్నది. వర్షాకాలంలో సరిపోయేంత రాయి, సిమెంటు store చేసుకోవలసిఉంది. లారీలు మూలపడిపోయాయి. సిమెంటు ఫాక్టరీ ఇస్తామన్నది ఇవ్వడం లేదు బ్లాకుమార్కెటులో private లారీల వారికి ప్రతిరోజూ ఇస్తున్నారు. అక్కడ ఉండే ఇంజనీర్లు, స్పెషల్ ఆఫీసర్లు కనులుండికూడా చూస్తూ ఏమిచేయజాలకపోతున్నారు అందువల్ల ముఖ్యమంత్రిగారు, పైనాన్సు మినిష్టరుగా ఇక్కడ

ఉన్నారు కాబట్టి మీరు జోక్యం చేసుకొని ఆ పనులు ఆగిపోకుండా సకాలంలో పనులు పూర్తి అయ్యేటట్లుగా వచ్చే సంవత్సరం 550 వేల ఎకరాలకు నీరు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని చెబుతున్నాను.

ఈ 1వ ఏప్రిల్ నుంచి goods vehicles పైన 45% tax విధిస్తూ చర్య తీసుకోబోతున్నారు. ఎసెంబ్లీకి ఏమీ తెలుపకుండా 45% వరకు తెలంగాణాలో ఉన్న లారీలమీద tax విధించడం సహించరాని విషయం. 40 రోజులనుంచి ఇక్కడ ఉన్నాము. రేపు ఇది రాబోతున్నది ఈ 40 రోజులనుంచ ఇది మా దృష్టికి తీసుకొనిరాకుండా తెల్లవారి దీనిని తీసుకొని రావడం సహించరాని విషయం. దీని గురించి ప్రభుత్వం పునరాలోచించాలని మనవిచేస్తున్నాను. చీఫ్ మినిష్టరుగారికి, లా మినిష్టర్ గారికి ఒక విషయం మనవి చేస్తాను. 24 వ మార్చినాడు కరీంనగర్ కలెక్టరు క్యాంపు క్లర్కు బాల కృష్టారెడ్డి అనే అడ్వొకేటును కలెక్టరు ఆఫీసుకు అతను ఒక చిన్న కేస్ విషయంలో వెళ్లినప్పుడు అతనినికొట్టి, తన్ని ఈవిధంగా అవమానించడం జరిగింది. Chief Minister గారికి, Law Minisier గారికి ఆ Bar Association వాళ్లు తెలిపారు. Chief Minister గారు collectorను విచారణ చేయమని చెప్పారనుకోండి. అయినప్పటికి ఒక camp clerk, Bar Association President అయినటువంటి బాలకృష్ణారెడ్డిని ఆఫీసులో కొట్టడం, తరువాత తన్నడం అనేటటువంటిది ఎంత అధ్వాన్న పరిస్థితిలో నేను చెప్పవలసిన అవసరంలేదు అలాగే కరీంనగర్ హాస్పిటల్ లో ఒక్క U. D. C. ఉన్నాడు. అతనికి ముగ్గురు భార్యలు. నేను 4 మాసాల క్రిందట ఎసెంబ్లీకి ఒక ప్రశ్న వేస్తే Director of Medical Servicesకు direct చేశారు. Director of Medical Services Civil Surgeon కు పంపగా ముగ్గురు భార్యలు లేరని అన్నారు. అతను 20 వేల రూపాయల బిల్డింగు కట్టాడని నా ప్రశ్నలో ఉంది. Building కట్టలేదని అబద్ధాలలో కూడుకున్న జవాబు నాకు పంపారు. ఈనాడు ఎసెంబ్లీ ఫ్లోరునుంచి నేను ఒక ఛాలెంజ్ ఇస్తున్నానని మనవిచేస్తున్నాను. Chief Minister గారు విచారణ చేయాలి అతనికి ముగ్గురు భార్యలున్నారు, జోసెఫ్, సరోనా, ఇంకో టీచర్ భార్య, ముగ్గురున్నారు. ఒక U D C. అయినవాడు ముగ్గురు భార్యలను ఏవిధంగా పోషించగలుగుతాడు. 8 సంవత్సరాలనుంచి అతనిని transfer చేయలేదు.

మిస్టర్ స్పీకర్:— చట్టసమ్మతంగా పెళ్లిచేసుకున్నవారేనా ముగ్గురుకూడా?

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— [illegible] మ్యాగా [illegible] పోయింది. [illegible] జరుగుతున్నది [illegible] సంబంధమున్నీ బహిరంగంగా జరుగుతున్నాయి [illegible] అతని పేరు ఏదైతే ఉన్నదో — పేరు — అడ్రసు — [illegible] లేదంటున్నారు. అతడు [illegible] ఉన్నాడని చెప్పుతున్నారు. [illegible] serious విషయం. అందుకని [illegible] 8 సంవత్సరాలు [illegible] వేసుకొని కూర్చుంటే వేలకు వేలు డబ్బు [illegible] మందులను black లో అమ్ముకొని డబ్బు [illegible] మునిసిపల్ వ్యవహారాలు కూడా అట్లానే ఉన్నాయి [illegible] లలో ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ట్రాన్స్‌ఫర్ [illegible]. 10 రోజుల క్రిందట మునిసిపల్ కౌన్సిలర్ సమావేశంలో [illegible] వచ్చి [illegible] మునిసిపల్ కౌన్సిలర్లు కుర్చీలు చేతులలో పుచ్చుకున్నారు. [illegible] వేసుకున్నారు. అప్పుడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పలాయనం చిత్తగించారు. మునిసిపల్ ఛైర్మన్ పలాయనం చిత్తగించారు [illegible] ఆఫీసరు సెలవు పెట్టి [illegible] కూర్చున్నారు. [illegible] మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ [illegible] గారి దృష్టికి తీసుకుపోవస్తే అతనిని ట్రాన్స్‌ఫర్ చేశారు [illegible] 24 గంటలలో మరి ఎవరువచ్చి ఆశ్రయించారో ఆ ట్రాన్స్‌ఫర్ కేన్సల్ చేశారు దానిని మంత్రిగారి దృష్టికి తెచ్చాము. అన్నీ [illegible] ఉన్నాయని చెప్పవలేను. మొత్తంమీద ఎడ్మినిస్ట్రేషన్ ఇంతలూజ్‌గా [illegible]. [illegible] బార్ అసోసియేషన్ చెయిర్‌మన్‌ను కొట్టినప్పుడు, ఈ విధంగా [illegible] డి సి. హాస్పిటల్‌లో ఉన్నవాడు ఈ విధంగా తతంగాలు ఆడుతూ ఈవిధంగా చేస్తే ప్రభుత్వంయొక్క ప్రతిష్ట చాల దెబ్బతింటుంది కనుక చర్య తీసుకోవాలని చెప్పి మనవిచేస్తున్నాను. కో ఆపరేటివ్ డిపార్టుమెంటుకు సంబంధించిన వ్యవహారాలు నేను ప్రభుత్వ దృష్టికి తీసకొని వచ్చాను. వరంగల్‌లో టాడీటాపర్సు సొసైటీ ఉంది. 1958 వ సంవత్సరంలో రు. 3,08 000 లు ఆరెళ్ళ బువ్వయ్య కొట్టేశారు. ఆనాడు ముఖ్యమంత్రిగారికి, కేంద్ర ప్రభుత్వమంత్రి శ్రీ పంజాబ్ రావు దేశముఖ్‌గారికి కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ మధుసూధనరావు గారు [illegible] కట్టలు పంపి చారు. ఇప్పటికి దాదాపు 6 సంవత్సరాలు అయిపోయింది. 6 సంవత్సరాలు అయినప్పటికి 3 రోజుల కిందట మన కో ఆపరేషన్ శాఖ మినిష్టర్ గారు [illegible] రామస్వామిగారు ఇది విచారణలో ఉందని చెప్పారు దానిపైన అర్థ

గంట చర్చ ఇవ్వాలని నేను కోరగా టైమ్‌లేదని చెప్పి మీరు దానిని తోసివేశారు. వరంగల్ ఆడిటూపర్సు కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించి 3.8 వేల రూపాయిలు దిగమింగిన అరెళ్ళ బుచ్చయ్య బహిరంగంగా తిరుగుతూ ఉన్నాడు. ఎందుకని అతనిమీద చర్యతీసుకోలేరు ఆవిధంగా లక్షలు లక్షలు డబ్బుకొట్టివేసినటువంటి సొసైటీల అధ్యక్షులు, కార్యదర్సులు పలాయనం చిత్తగించారని చెప్పి అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పారు. వారిమీద చర్యలు తీసుకోవడంలేదు ముకబుల్, ఇమ్మ్యువబుల్ ప్రాపర్టి ఉన్నప్పటికి ప్రభుత్వ అధికారుల లాలూచీతో వారిమీద చర్య తీసుకోవడంలేదు. మరొక సొసైటీలో చిలుకూరి నరసింహారెడ్డి కట్టవలసి ఉంటే అతను డిలే చేస్తే డిమాండు నోటీసులు వచ్చాయి ఫలానా డేట్‌లోపల కట్టవలసినదని. టైమ్‌లో కట్టాడు గడువు తరువాత ఒక సంవత్సరం కిందట కడితే మొన్న 15 రోజుల కిందట రిజిస్ట్రారు పెట్టి కేస్ నడుపుతున్నారు. అ విషయాన్ని నేను రిజిస్ట్రారు గారికి వ్రాతమూలకంగా స్వయంగా యిచ్చాను. సరిచేయగలుగుతాము, ఏమి చేయలేము అన్నారు డబ్బుకట్టి ఒక సంవత్సరం అయినది 15 రోజులకిందట పోలీసులు అరెస్టుచేసి జైలులో పెట్టారు తోట రామస్వామిగారికికూడా కమలా దేవిగారు చెప్పారు ఏమి చేయగలుగుతాని ఆయన అన్నారుట లక్షలు దిగమింగినవారు బహిరంగంగా తిరుగుతున్నారు డబ్బుకట్టినవారు, కొంచం ఆలస్యంగా కట్టారు, ఒక సంవత్సరం కిందట కడితే మొన్న 15 రోజుల కిందట అరెస్టు చేశారు.

కాబట్టి Cooperative Department ఏదైతే ఉన్నదో అదివాలా అధ్వాన్నంగా నడుస్తున్నది అందుకని చెప్పి, ప్రభుత్వము జోక్యము తీసుకొని ఇప్పుడు జరుగుతున్నటువంటి లోపాలను పరిష్కరించే దానికి వాటిని సవరించడానికి ప్రభుత్వము తగిన చర్యలు తీసుకొంటుందని. ఇప్పుడైనా మా సూచనలు దృష్టిలో పెట్టుకొని, యోగ్యమైన సూచనలయినా అమలులో పెట్టి మరి ఈ విధంగా కొంత మంచిపేరు తీసుకోవలసిందని కోరుతూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

(*Mr. Speaker in the Chair*)

డాక్టర్ ఎం చెన్నారెడ్డి:—అధ్యక్షా, చివరి రోజుకూడా చాలా మంది గౌరవసభ్యులు మాట్లాడారు. ప్రతివారు ఇంకా కొంతసేపు మాట్లాడేటటువంటి ఆసక్తి చూపించారు. ఇంకా చాలమంది మాట్లాడేవారు మిగిలిపోయినారు,

ఎన్ని పర్యాయాలు, ఈ విధంగా చెప్పడం జరిగినా, అదే ఉంటోంది [illegible] చెప్తూ ఉన్నది. ఆ చెప్పినటువంటి points ఎన్ని ఉన్నాయో వాటన్నిటికీ సరిగా సమాధానం చెప్పాలంటే, సహజంగా ఎక్కువ సమయం పడుతుంది. [illegible] చెప్పిన దంతా పూర్తిగా వినలేదే, సరిగా చెప్పలేదు అనేటటువంటి కోపముకూడా వస్తుంది. మొన్న ముఖ్యమంత్రిగారి Demandలో వారు 12 [illegible] మాట్లాడే టటువంటి పరిస్థితి వచ్చింది. దానికంటె కొంత వేగంగా [illegible] ఈ రోజున చాలామంది సభ్యులు చెప్పిన points అన్నీ చెప్పాలంటే కష్టము. [illegible] వరకు కొన్ని ముఖ్యమైన points పైన క్లుప్తంగా మనవి చేయడానికి ప్రయత్నం చేస్తాను.

మొట్టమొదట ప్రసాదరావుగారు చాలా ముఖ్యమైన విషయాలు చెప్పినారు. వారు చెప్పేటటువంటి ధోరణి చాలా బాగున్నది. నేను వారిని అభినందిస్తున్నాను. వారు ప్రధానంగా చెప్తూ ఉండేది మా left communists అసెంబ్లీలో లేరు కదా, వారు లేకుండా జరుపుకొంటున్నాము, ఎంత నష్టము జరిగింది ఇది democracy కి ఎంత నష్టము జరిగింది, అది democracy కి ఎంత లోపము జరిగింది అని చాలా గాఢమైన విచారముతో, బాధతో చెప్పారు. అది మాత్రం మనమంతా చూచాము. నిజంగా, ఈ విషయం గురించి మనము ఎన్నో పర్యాయాలు చర్చలు జరుపుకొన్నాము. నాకు ఒకటి [illegible] అనిపించింది వారు లేని లోపము ఉన్నది, Democracyలో వారికి అధికారము లేదా ప్రపంచములో ఎక్కడైనా అట్లా జరుగుతుందా అని అన్నారు. నేను ప్రపంచము దేశాల జోలికిపోతే బాగుండదు ఈ సభలో రష్యాలో లేక ఇంకొక దేశాలలో చెప్పాలంటే, అక్కడ ఇటువంటి వ్యవహారాలు, ఎట్లా జరుగుతూ ఉంటాయో అక్కడ ఎట్లా జరుగుతూ ఉంటాయో అక్కడ జరిగేటటువంటిది మరి ఎవరికీ తెలియదు అనుకొంటె మాత్రం అది పొరపాటు అని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అది మాత్రం నేను స్పష్టపరుస్తున్నాను. నిజానికి ఎందుకు పెట్టవలసి వచ్చిందో అనేటటువంటి మాట, దానిపైన విచారము లేక వారికి ఉండేటటువంటి ధోరణి మంచిదికాదు. దేశము యొక్క integrityకి ఇది మంచిది కాదు. అని చెప్పేటటువంటి మాటను దానితో జోడిస్తూ ఉంటె, కేవలం ఇటువంటి సందర్భాలలో అన్ని Courtsలోనే పెట్టి తేలుస్తాము అనేటటువంటిమాట సరియైనది కాదు. అనేక సందర్భాలలో చర్యలు తీసుకోవలసి యుంటుంది. ఈ నాడు కేంద్ర ప్రభుత్వము తీసుకొన్నటువంటి చర్య, వారు వివరాలు చెప్పారు. Home Ministerగారు, రేడియో స్పీచే కాదు, White Paper ఇవ్వడం జరిగింది అనేక విషయాలు చెప్పారు. ఇంకా కొన్ని విషయాలు చెప్పకూడదు. అనేటటువంటి పద్ధతిలో కూడా చెప్పారు. ఏ పద్ధతిలో

Public interest, దేశరక్షణకు ఉండేటటువంటి పరిస్థితులు ఉన్నాయో వాటిని రాష్ట్ర ప్రభుత్వము కేంద్రప్రభుత్వముపైన వేసి వొత్తిడి చేస్తాము అనే అభిభావము ఏదైతే చెప్పారో అది సరిఅయినది కాదు, ఈనాడు దేశం ఏ రకమైన చిక్కులు లేకుండా ఉండాలని చెప్పేటటువంటి మాట దానికి మనమంతా మన ఏకాభి ప్రాయాన్ని నిర్మాణం చేయడానికి ప్రయత్నం చేస్తాము అనేటటువంటి ధోరణిలో ఉపన్యాసాలు వుంటే, వొత్తిడులు ఉంటే దేశ క్షేమానికి బాగుంటుంది అనేటటు వంటి మాట నేను మనవి చేస్తున్నాను వారికి రాజకీయంగా political pensions లేకపోతే family పోషణ్యాలు కలిగించేటటువంటివి అంతాకూడా అనేక పర్యాయాలు చర్చలు జరిగాయి. ఈ రోజు ఉదయం ముఖ్యమంత్రిగారు వారికి వచ్చినటువంటి ప్రశ్నల సందర్భంలో సుమారు 20,25 నిముషాలు ఆ ప్రశ్నకై చర్చజరిగి చాలా వివరాలు ఈ House ముందు వచ్చినాయి. నేను ఆ వివరాలలోకిపోయి, అధికంగా సమయము తీసుకోదలచుకోలేదు, అయితే, వారు అన్నారు, మంత్రులు ఎవరుకూడా స్పష్టమైన జవాబులు ఇవ్వరు, ఎప్పుడు ఏమి చెప్పినా, అన్ని ఆలోచన చేస్తాము అనో, లేకపోతే, వారికి సంతృప్తి కలిగేటటువంటి ధోరణిలో వివరాలు చెప్పారు అని చెప్పారు. ఇది చాలా relative term ఇది absolute term కాదు ఒక కొలత బద్ధగా ఇదిగో ఈ మాట చెప్పితే తృప్తి అవుతుంది అని చెప్పడం చాలా కష్టమైనపని. ఉన్నటువంటి సమాచారాన్ని బట్టి వీలైనంత వరకు ఈ Houseను, publicను confidenceలోకి తీసుకోవాలి, లేకపోతే, ఈ Houseను ప్రతిపక్షమే ఉపయోగించుకొంటుందనే మాటకాదు. మాకు కూడా, మేము చేసేటటువంటి పని, మేము అవలంబిస్తున్న పద్ధతితో వీలైనంతవరకు, మాకు ఉండేటటువంటి policies, ఆలోచనలు, మేము House ముందు పెట్టి, ప్రజలు ఆమోదించి, వారి ఆశీర్వాదాలు పొందాలనేటటువంటి ఆలోచన, ఆశ్రయం మాకు కూడా ఉంటుందని మనవి చేస్తున్నాను. వీలైనంతవరకు print చేసో, cyclostyle చేసో సమాచారాన్ని అందచేసి లేవదీసిన సమస్యలకు సమాధానాలు చెప్పుకొనేటటువంటి ప్రయత్నం చేస్తున్నాము అది సంతృప్తిగా లేదని చెప్పడం అది relative term తప్ప, మరొకటి కాదని నేను మనవి చేస్తున్నాను. Prices increase గురించి చెప్పారు. ఇది చాలా తీవ్రమైన సమస్య, చాలా విపరీతంగా పెరుగుతున్నాయి. అర్థికంగా మనము ఆలోచనచేసి, మనము ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మాణము చేసుకొంటూ ఉండేటటువంటి ఈ సమయాన prices పెరగడం మంచిదని ఎవరూ అనుకోవడంలేదు. అయితే, దీనిని తగ్గించాలి. అరికట్టాలి అని చెప్పేవంటి ప్రయత్నాలు ఆహార రంగములో అయితే నేమి, ఇతర రంగాలలో Consumers goods.

